## వర్షాలపై మొబైళ్లకు అలెర్ట్ సందేశాలు పంపండి...

ఉత్తరాంధ్రను వానలు ముంచెత్తుతుండడంతో విజయవాడ నుంచి హోంమంత్రి అనిత బయలుదేరి వెళ్లారు. కోస్తాంధ్రలోను అతి భారీ వర్షాలున్నాయన్న వాతావరణ శాఖ సమాచరం నేపథ్యంలో రాబోయే 72 గంటలు జాగ్రత్తగా ఉండాలని హోం మంత్రి సూచించారు. వంశధార, నాగావళి, బహుదా పరివాహక ప్రాంతాల ప్రజల మొబైళ్లకు ఎప్పటికప్పుడు అలెర్ట్ సందేశాలు పంపి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

భారీ వర్షాలు.. బొర్రా గుహలు మూసివేత

గోపాలపట్నం, కంచరపాలెం, అరకులోయ పరిసర ప్రాంతాలలో కొండ చరియలు విరిగిపడిన ఘటనలపై హోంమంత్రి విచారం వ్యక్తం చేశారు. జ్ఞానాపురం ఎర్రిగెడ్డ, అల్లూరి జిల్లా మత్స్యగెడ్డల ఉగ్రరూపంపై ఎప్పటికప్పుడు వివరాలందించాలని ఆదేశించారు. ముంపు బారిన పడే అవకాశమున్న ప్రాంతాలలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

రాహుల్ పప్పు కాదు.. ఆయనలో క్వాలిటీస్ చెప్పిన శామ్ పిట్రోడా

కాగా.. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ తీరం దాటనుండడంతో ఆ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వరదలు ఉప్పొంగుతున్నాయి. జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. అల్లూరి జిల్లా చింతపల్లి- నర్సీపట్నం ప్రధాన రహదారిలో రాకపోకలు బంద్ అయ్యాయి. రెండు రోజుల వర్షానికి పలుచోట్ల కాజ్‌వేలు కొట్టుకుపోయాయి. మడిగుంట, రాజుపాకలు గ్రామాల వద్ద వరద ఉధృతికి కాజ్ వేలు కొట్టుకుపోయాయి. గిరిజన ప్రాంతంలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో తెల్లవారుజాము నుంచి చింతపల్లి- నర్సీపట్నం మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. రింతాడ గ్రామం వద్ద మరో కాజ్‌వే కూడా కొట్టుకొని పోవడంతో సీలేరు -చింతపల్లి మార్గంలో కూడా రాకపోకలు నిలిచిపోయాయి. కాజ్ వేలు పునరుద్ధరణ చర్యలను జాతీయ రహదారి అధికారులు మొదలుపెట్టారు.

## హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల హర్షం

అయితే తెలంగాణ హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. కీలక వ్యాఖ్యలు

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

4కోట్ల మోసాలకు పాల్పడిన రాజస్థాన్ ముఠా అరెస్ట్

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

అనర్హత వేటు విషయంలో కాలయాపన చేయొద్దు: ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు. అనర్హత వేటు విషయంలో కాలయాపన చేస్తే అపహస్యం కాక తప్పదని విమర్శలు చేశారు. మూడు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయని స్పష్టం చేశారు. ముగ్గురు ఎమ్మెల్యేలతో మిగతా వారిపై కూడా నిర్ణయం తీసుకుని వేటు వేయాలని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ తెలిపారు.

## ఆర్ఆర్‌బీ నోటిఫికేషన్ విడుదల..

ఇంటర్నెట్ డెస్క్: రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ 2024 అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేషన్ పోస్టుల భర్తీ కోసం నాన్ టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేసింది. రైల్వే రిక్రూట్‌మెంట్ కంట్రోల్ బోర్డ్ ఈ లింక్‌లో ఇందుకు సంబంధించిన వివరాలు అందుబాటులో ఉంటాయి. ఈ లింక్ క్లిక్ చేసి ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రాడ్యుయేట్ స్థాయి ఉద్యోగ దరఖాస్తు ప్రక్రియ సెప్టెంబర్ 14న ప్రారంభమై.. అక్టోబర్ 13న ముగుస్తుంది. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి దరఖాస్తుదారు ప్రక్రియ సెప్టెంబర్ 21న ప్రారంభమై అక్టోబర్ 13న ముగుస్తుంది.

రిక్రూట్‌మెంట్ వివరాలు..

మొత్తం ఖాళీలు: 11,558 పోస్టులు గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టులు: 8,113 పోస్టులు చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్: 1,736 పోస్టులు స్టేషన్ మాస్టర్: 994 పోస్టులు గూడ్స్ రైలు మేనేజర్: 3,144 పోస్టులు జూనియర్ అకౌంట్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్: 1,507 పోస్టులు సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 732 పోస్టులు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి పోస్టులు: 3,445 పోస్టులు కమర్షియల్ కమ్ టికెట్ క్లర్క్: 2,022 పోస్టులు అకౌంట్స్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 361 పోస్టులు జూనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్: 990 పోస్టులు ట్రైన్స్ క్లర్క్: 72 పోస్టులు దరఖాస్తు రుసుము : ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికులు, మహిళలు, పీడబ్ల్యూబీడీ, ట్రాన్స్‌జెండర్లు, మైనారిటీలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతి (ఈబీసీ) అభ్యర్థులకు దరఖాస్తు రుసుం రూ. 250 కాగా, మిగతా వారందరూ రూ. 500 చెల్లించి అప్లై చేసుకోవాలి. కంప్యూటర్ ఆధారిత పరీక్ష కు హాజరైన తర్వాత ఫీజులో కొంత భాగం తిరిగి చెల్లిస్తారు. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాలనుకుంటే తరచూ ఆర్ఆర్‌బీ వెబ్‌సైట్‌ను చెక్ చేస్తూ ఉండండి.

## పౌర విమానయాన రంగం అభివృద్ధిపై మంత్రి రామ్మోహన్ కీలక నిర్ణయాలు

ఢిల్లీ: పౌర విమానయానంపై ఢిల్లీలో రెండు రోజుల పాటు రెండో ఆసియా పసిఫిక్ సివిల్ ఏవియేషన్ మంత్రుల సమావేశం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. కాగా, ముగింపు కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఈ నెల 11, 12 తేదీల్లో "భారత మండపం" లో జరిగే సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొంటున్న 41 దేశాలకు చెందిన పౌరవిమానయాన శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొంటున్నారని తెలిపారు. దేశంలో పౌర విమానయాన రంగం అభివృద్ధి, 41 దేశాల మధ్య విమాన సౌకర్యాలను మెరుగు పరచడంపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మెరుగైన వస్తు రవాణాతో పాటు, పరస్పర సహకారంతో పాటు, అనుభవాలను పంచుకోవడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. భారత పౌర విమానయానాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు. గ్రీన్ ఫీల్డ్, ఎయిర్ పోర్ట్‌లు, ప్రయాణ సౌకర్యాలు, ఫ్యూయల్, పౌర విమానయాన వ్యవస్థల అభివృద్ధిపై చర్చలు జరుగుతాయని చెప్పారు. ఈ సమావేశానికి పాకిస్తాన్ హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. చైనా హాజరుపై సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## ప్రజల కోసం నా జీవితం అంకితం

చూశానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా కొన్ని సందర్భాల్లో చివరి వ్యక్తికి సహాయం చేయలేకపోయామనే బాధ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బోట్ల ద్వారా ప్రకాశం బ్యారేజీని ఢీ కొట్టించే కుట్ర వైసీపీ నేతలు పన్నారని విమర్శలు చేశారు. మొన్నటి వరకూ ఇసుక దొంగ వ్యాపారం చేసిన బోట్లను, ప్రజలను ముంచేందుకు పంపించారని సీఎం చంద్రబాబు ఆరోపించారు.

ప్రజలంతా నా వెంట నిలిచారు

"గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పనిచేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈ రోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్య ఉన్నా. ఆ రోజూ బస్సులోనే ఉన్నా, ఈ రోజూ బస్సులోనే ఉన్నా. ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జఠిలమైన సమస్యను సమన్వయంతో ప్రణాళికతో జాగ్రత్తగా పరిష్కరిస్తున్నామని అన్నారు. ఆప్కో, ఇతరత్రా దగ్గర ఎన్ని బట్టలు ఉంటే అన్నీ తెప్పించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇంటిలో ఉండే వారికి తలా ఒక జత బట్టలు ఇస్తామని అని మాటిచ్చారు. అప్కో లేదా ఇతర సంస్థల నుంచి వెంటనే దుస్తులు తెప్పించి ఇచ్చే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## రాజధాని ప్రజలకు హై అలర్ట్.. టపాసుల అమ్మకంపై పూర్తిగా నిషేధం

అయితే అన్నింటికంటే ఎక్కువగా ఢిల్లీ నగరం వాయు కాలుష్యంతో అతలాకుతలం అవుతోంది. అక్కడి ప్రభుత్వం వాయుకాలుష్యాన్ని కంట్రోల్ చేయాలని చాలానే చూస్తున్నా.. సమస్య కత్తిమీద సాములా మారింది. ఇప్పటికే సరిబేసి విధానంలో వాహనాలు నడిపే పద్ధతిని అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం.. కాలుష్య కట్టడికి సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఎప్పటిలాగే వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు దీపావళి వేడుకలపై కేజ్రీవాల్ సర్కార్ ఆంక్షలు విధించింది. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకుగానూ రాజధానిలో పటాకుల ఉత్పత్తి, అమ్మకం, వాడకాన్ని నిషేధించింది. ఆన్‌లైన్‌లో పటాకుల అమ్మకం, సరఫరాపై కూడా నిషేధం వర్తిస్తుందని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిషేధాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసులు, కాలుష్య నియంత్రణ కమిటీ, రెవెన్యూ శాఖల సహకారంతో ప్రణాళికను సిద్ధం చేస్తామని ఆయన తెలిపారు. పటాకుల ఉత్పత్తి, నిల్వ, అమ్మకం, వినియోగంపై జనవరి 1, 2025 వరకు నిషేధం అమలులో ఉంటుందని రాయ్ ప్రకటనలో పేర్కొన్నారు.

## కృష్ణా జిల్లాలో భారీ వర్షం.. మరో ఏడు జిల్లాల్లో అతి భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి




తీవ్ర వాయు గుండం

మరికాసేపట్లో పూరి తీరానికి సమీపంలో తీవ్ర వాయుగుండం తీరం దాటనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటిన తర్వాత మరికొన్ని గంటలు తీవ్ర వాయుగుండంగా కొనసాగే అవకాశం ఉంది. సోమవారం అర్ధరాత్రికి క్రమంగా బలహీనపడి వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో చాలా చోట్లా మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ముఖ్యంగా.. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అయితే.. కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం భారీ వర్షాలు మాత్రమే కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కాగా.. విశాఖపట్నం, తూర్పుగోదావరి జిలాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉంది. ఈ జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదై అకస్మాత్తుగా వరదలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తీరం వెంబడి గంటకు 45 నుంచి 55 కిలోమీటర్లు వేగంతో సోమవారం సాయంత్రం వరకూ బలమైన గాలులు వీస్తాయి. రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నది. గడిచిన 24 గంటలలో అత్యధికంగా అల్లూరి జిల్లాలోని చింతపల్లిలో 13 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. విజయనగరం జిల్లాలోని పూసపాటి రేగలో 9 సెంటీమీటర్లు, విశాఖ ఎయిర్ పోర్టు వద్ద 9 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదు అయ్యిందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట తాండవ నది వరద ఉధృతిని హోంమంత్రి వంగలపూడి అనిత పరిశీలించారు. నదిని ఆనుకొని ఉన్న కాలనీలోని ప్రజలను పరామర్శించి అంతా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ఇదిలా ఉంటే.. భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆదివారం రోజునే ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఆయా జిల్లాల్లో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లను, అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. జిల్లాల వారీగా నమోదైన వర్షపాతం వివరాలను టెలీకాన్ఫరెన్స్‌లో సీఎంకు వివరించారు కలెక్టర్లు. తమ తమ జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను సీఎంకు వివరించారు కలెక్టర్లు. ఈ సందర్భంగా సీఎం సైతం కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. జిల్లాల్లో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందని.. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ ఫ్లో.. ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని సమర్థవంతంగా ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు. కాలువలు, చెరువులు, డ్రెయిన్లకు గండ్లు పడకుండా చూసుకోవాలన్నారు.ద

## సుప్రీంను ఆశ్రయించిన అవినాశ్..

మొదటి పేజీ తరువాయి



అరెస్ట్ కాగా.. మరికొందరి కోసం పోలీసులు వేట సాగిస్తున్నారు. అయితే.. అరెస్ట్ నుంచి తప్పించుకోవాలని వైసీపీ యువనేత దేవినేని అవినాశ్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే విదేశాలకు పారిపోతుండగా.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో పోలీసులు పట్టుకున్న సంగతి తెలిసిందే. ఆ తర్వాత బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించడం.. న్యాయస్థానం నిరాకరించడంతో ఇక దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

ఊరట దక్కేనా..

ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో దేవినేని అవినాశ్ పిటీషన్ దాఖలు చేశారు. ఇప్పటికే ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించడంతో.. సుప్రీంకోర్టులో అయినా ఊరట దక్కుతుందేమోనని అవినాశ్ ఆశలు పెట్టుకున్నారు. సుప్రీంను ఆశ్రయించడంతో.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాలు చేసినట్లు అయ్యింది. ఇదివరకే.. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం వైసీపీ నేతలు దేవినేని అవినాశ్, తలశీల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేశ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డితో పాటు పలువురు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే.. ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ససేమిరా అనడంతో.. ఈ తీర్పును సుప్రీంలో సవాలు చేస్తూ అవినాశ్ పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం నాడు ఈ పిటిషన్ సుప్రీంకోర్టులో విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇక్కడైనా ఊరట దక్కుతుందో లేదో చూడాలి.

హైకోర్టు ఏం చెప్పింది..?

టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లో అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు వైసీపీ నేతలకు హైకోర్టు నో చెప్పేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న వైసీపీ నేతలకు ముందస్తు బెయిల్ ఇచ్చేది లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించే ప్రసక్తే లేదని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో దేవినేని అవినాష్, అప్పిరెడ్డి, నందిగాం సురేష్, తలశిల రఘురామ్‌తో పాటు 14 మందికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నో చెప్పింది. ఇక చంద్రబాబు ఇంటిపై దాడి కేసులో జోగి రమేష్‌కు బెయిల్ తిరస్కరించింది ధర్మానసం. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో వీరందరినీ పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉంది. కాగా.. తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడి కేసు వైసీపీ నేతల మెడకు చుట్టుకుంది. 2021 అక్టోబర్ 19వ తేదీ సాయంత్రం వైసీపీ నేతలు విజయవాడలో టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి ఇంటితోపాటు తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై దాడులు చేసి వీరంగం సృష్టించారు. ఈ దాడుల దృశ్యాలు టీడీపీ కార్యాలయంలోని సీసీటీవీ పుటేజీలో రికార్డు అయ్యాయి. అప్పట్లో కార్యాలయంపై దాడికి నిరసనగా చంద్రబాబు రెండు రోజులపాటు మౌన దీక్ష కూడా చేశారు. ఆ తర్వాత రాష్ట్రపతికి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసును మళ్లీ ఓపెన్ చేయడంతో అరెస్టుల పర్వం కొనసాగుతోంది.

## చిన్నారుల పెద్ద మనసు.. చలించిపోయిన సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు విజయవాడ అతలాకుతలం అయిన సంగతి తెలిసిందే. ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలే. వరద బాధితులను ఆదుకోవడానికి సినీ, రాజకీయ.. పలు రంగాలకు చెందిన ప్రముఖులు ముందుకొచ్చి.. తమ వంతుగా విరాళాలు ప్రకటించారు. ఇందులో కొందరు నేరుగా సీఎం సహాయ నిధికి ట్రాన్స్‌ఫర్ చేయగా.. మరికొందరు నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కులు అందజేశారు. ఇలా సామాన్యుల నుంచి సెలబ్రిటీ వరకూ విరాళాలు ప్రకటిస్తూ పెద్ద మనసు చాటుకున్నారు. అయితే.. తాజాగా ఓ మారుమూల గ్రామంలోని స్కూల్ చిన్నారులు.. వరద బాధితుల కోసం మేము సైతం అంటూ ముందుకొచ్చారు. ఒక్క మాటలో చెప్పాలంటే చిట్టి చేతులతో పెద్ద సాయమే చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేసిన సీఎం చంద్రబాబు ఎమోషనల్ అయ్యారు.

చిట్టి చేతులకు ప్రశంస..

ఓ మారుమూల గ్రామంలో స్కూల్ చిన్నారుల పెద్ద మనసు చూసి సీఎం చలించిపోయారు. ఈ వీడియో నిజంగా తన విషయంలో ఈ రోజును గొప్పగా మార్చింది అంటూ ఎక్స్ వేదికగా చంద్రబాబు ట్వీట్ చేశారు. పూర్తి వివరాల్లోకెళితే.. ' పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం, పడమర విప్పర్రు గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన ఈ చిన్నారులు పెద్ద వాళ్లకు కూడా ఆదర్శంగా నిలిచారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చి.. అసాధారణ కరుణను ప్రదర్శించారు. మొత్తం 31 వేల రూపాయలు సేకరించి అందించడం నిజంగా చాలా గ్రేట్. విద్యార్థుల్లో ఇలాంటి ఉదాత్తమైన విలువలను పెంపొందించడం పట్ల స్కూలు యాజమాన్యాన్ని అభినందిస్తున్నాను.అవసరం ఉన్న వారి పట్ల శ్రద్ధ వహించడం సాయం చేయడాన్ని వారికి బోధించడం చాలా గొప్ప విషయం. ఈ విలువలను విద్యార్థులు పాటించేలా చూసిన పాఠశాల యాజమాన్యాన్ని నేను అభినందిస్తున్నాను. ఇటువంటి సంఘటనలు మానవత్వంపై మన విశ్వాసాన్ని పునరుద్ధరిస్తాయి. దయగల, బాధ్యతగల పౌరుల నేతృత్వంలోని మంచి భవిష్యత్తును ఇలాంటి సంఘటనలు వాగ్దానం చేస్తాయి ' అని ట్విట్టర్‌లో చంద్రబాబు అభినందించారు.

బట్టలు ఇస్తాం.. స్పందించండి

ఇదిలా ఉంటే.. సోమవారం సాయంత్రం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడలోని ఉర్మిలా నగర్, కవేలా సెంటర్, సింగ్ నగర్, పైపుల రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి.. వరద బాధితులను పరామర్శించారు. ' ఒక్కో ఇంటికి ఒక్కో జత బట్టలు ఇస్తాము. చాలామంది బట్టలు పోయాయి అని చెబుతున్నారు. చెడిపోయిన వస్తువులను బాగు చేసేందుకు అర్బన్ కంపెనీకి బాధ్యతలు అప్పగిస్తాం. ఇన్సురెన్స్ క్లయిమ్ పెడితే వెంటనే ఇప్పిస్తాం. కాల్స్‌కు రెస్పాండ్ కావాలి. మీరు ఫీడ్ బ్యాక్ ఇస్తేనే మాకు నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుంటుంది

## ఐఐహెచ్‌టీని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (సోమవారం) నాంపల్లిలో ఐఐహెచ్‌టీ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ) వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. విద్యార్థుల సమయం వృథా కాకూడదని, తెలుగు యూనివర్శిటీలో ఐఐహెచ్‌టీలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాది ఐఐహెచ్‌టీని స్కిల్ యూనివర్సిటీకి తరలిస్తామని చెప్పారు. ఒక్కో విద్యార్థికి నెలకు 2500 స్టై ఫండ్ ఇస్తామని హామీ ఇచ్చారు. "గతంలో సినీ తళుకు బెళుకులు కూడా చేనేతకి తెచ్చారు. కానీ నేతన్నల రాత మారలేదు. గతంలో సిరిసిల్లలో కార్మికులకు బకాయిలు పెట్టారు. ఆ మొత్తం మేము అధికారంలోకి వచ్చాక విడుదల చేశాం. బతుకమ్మ చీరలకు కట్టుకునే స్థాయిలో నాణ్యత లేవు. మంచి డిజైన్‌తో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు ఒక్కొక్కరి ఏడాదికి 2 చీరలు ఇస్తాం. బతుకమ్మ చీరలు ఆగిపోయాయని ఆలోంచాల్సిన అవసరం లేదు" అని రేవంత్ రెడ్డి అన్నారు నేతన్నలకు రుణమాఫీ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీకి ఇప్పుడే ఆదేశాలు ఇస్తున్నామని అన్నారు. " మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా ఎప్పుడు ముందు ఉంటా. కొడంగల్ నియోజక వర్గంలోని నేతన్నలతో నాకు మంచి సంబంధాలు ఉన్నాయి. నేతన్న కొండా లక్ష్మణ్ బాపూజీ వారసులు. త్యాగాలు చేస్తే ఎలా వేలాది కోట్ల ఆస్తులు సంపాదించారు. పదవిని తృణప్రాయంగా త్యాగం చేసింది కొండా లక్ష్మణ్ బాపూజీ" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరును పెట్టాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతన్న, నేతన్నలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. " చేనేత సమస్యలకు సాంకేతికతే ముఖ్య కారణం. చేనేత ఉత్పత్తులు ప్రపంచానికి ఎగుమతులు కావాలి. అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. మన పిల్లలకు మన నైపుణ్యం అందించేందుకు ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేస్తాం. అతి తక్కువ సమయంలో కేవలం 10 రోజుల్లోనే ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేశాం. ప్రస్తుతానికి ఐఐహెచ్‌టీ తరగతులు తెలుగు వర్సిటీలో అందిస్తున్నాం. త్వరలో ఐఐహెచ్‌టీని స్కిల్ వర్శిటీకి తరలింపు. నేతన్నల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి. చిన్న వయస్సులోనే రేవంత్ సీఎం అయ్యారు.

## ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతులు పూర్తి..

అమరావతి/విజయవాడ: ప్రకాశం బ్యారేజీ వద్ద దెబ్బతిన్న గేట్ల మరమ్మతు పనులు పూర్తయ్యాయి. కేవలం 5 రోజులలోపే మూడు గేట్ల వద్ద భారీ కౌంటర్ వెయిట్లు ఏర్పాటు చేయడం జరిగింది. 67, 69, 70 గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్ల వద్ద ఇంజనీర్లు మరమ్మతు పనులు పూర్తి చేశారు. దెబ్బతిన్న వాటి స్థానంలో స్టీల్‌తో తయారు చేసిన భారీ కౌంటర్ వెయిట్లను ఇంజినీర్లు ఏర్పాటు చేశారు. ఇరిగేషన్ చీఫ్ అడ్వైజర్ కన్నయ్య నాయుడు మార్గదర్శనలో కౌంటర్ వెయిట్లు ఏర్పాటు పూర్తయ్యాయి. బెకెమ్ ఇన్ ఫ్రా సంస్థ గేట్ల మరమ్మతులు చేపట్టి పూర్తి చేసింది. రేయింబవళ్లు పనిచేసిన సిబ్బంది, ఇంజినీర్లు, అధికారులను కన్నయ్య సన్మానించారు. మార్గదర్శనం చేసిన కన్నయ్యను తిరిగి ఇంజినీర్లు, అధికారులు సన్మానించారు.

కష్టపడ్డాం..

ఈ సందర్భంగా కన్నయ్య మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు సహకారం, ప్రోత్సాహంతోనే పనులు వేగంగా పూర్తి చేశామన్నారు. గేట్లు మరమ్మతు పనులు శరవేగంగా చేశామని.. ప్రస్తుతం ఆ మూడు గేట్లూ సమర్థవంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు. రైతులకు నష్టం జరగకూడదనే రేయింబవళ్లు కష్టపడి పని చేసి పూర్తి చేశామని నాయుడు వెల్లడించారు. అంతేకాదు.. ఏపీలో లక్షలాది ఎకరాల్లో ఉన్న పంట పొలాలను రక్షించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఇదిలా ఉంటే.. ప్రకాశం బ్యారేజీకి పూర్తి అయిన విరిగిపోయిన కౌంటర్ వెయిట్ తొలగించడం జరిగింది. దగ్గరుండి పనులను నిపుణుడు కన్నయ్య పర్యవేక్షణలో ఈ పనులు జరిగాయి. కాగా.. రేపటి నుంచి బోట్లు తొలగింపు ప్రక్రియను అధికారులు ప్రారంభించనున్నారు.

కుట్ర కోణం ఇలా..

ఇదిలా ఉంటే.. ప్రకాశం బ్యారేజీను పడవలు ఢీ కొట్టిన ఘటనలో పోలీసులు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. ఈ మూడు కేసుల్లో నిందితులుగా ఉషాద్రి, కోమటి రామ్మోహనరావులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఇద్దరినీ సోమవారం సాయంత్రం విజయవాడ కోర్టులో పోలీసులు హాజరు పరిచారు. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ప్రకాశం బ్యారేజ్ బోట్ల విషయంలో కుట్రకోణం ఉందన్నారు. విచారణ జరుగుతోంది.. ఇప్పటికే ఇద్దరిని అరెస్ట్ చేశామని హోం మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో కూర్చుని మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎంతోమంది దాతలు సహాయం చేస్తున్నారని.. వాటర్ ప్యాకెట్ కూడా ఇవ్వనోళ్లు మాట్లాడడం విడ్డూరం ఉందని విమర్శకులు, వైసీపీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇలాంటి సమయంలో కూడా బెంగళూరు వెళ్లారని మంత్రి అనిత ఒకింత వ్యంగ్యంగా మాట్లాడారు.

# ప్రజాసమస్యల పరిష్కార వేధికకు 3 అర్జీలు



రేపల్లె సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : .రెవిన్యూ డివిజనల్ అధికారి వారి అధ్యక్షతన రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగినది . సదరు కార్యక్రమమునకు 3 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో హేలా షారోన్ తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రీవెన్స్ కు వచ్చిన ఫిర్యాదులు రేపల్లె మున్సిపాలిటీ 9 వ వార్డు నుంచి ఆలపాటి రమేష్ బాబు అనువారు వారి తండ్రిగారి నుండి 500 చదరపు గజాల ఇండ్ల స్థలము సంక్రమించిందని దాని యందు 333చదరపు గజాల స్థలమును అమ్ముకొనగా 167 చదరపు గజాల స్థలము ఉన్నదని సదర స్థలము కొలతల దాఖలా తగ్గుచున్నదని కావున సదర స్థలమునకు సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ . రేపల్లె మున్సిపాలిటీ 27వ వార్డు నందు మంగనేని రత్తయ్య అనువారు రేపల్లె సర్వేనెంబర్ 142/8 తనకు గల 223 చదరపు గజాల స్థలము ఎండోమెంట్ ల్యాండ్ నందు నమోదు కాబడి ఉన్నదని కావున సర్వే నెంబర్ను 22 %ఖ% లిస్ట్ నుండి తొలగించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ రేపల్లె మున్సిపాలిటీ 12 వ వార్డు నుండి రేపల్లె సర్వేనెంబర్ 244 / 1,2,3,4, : 0.075 సెంట్లు ఇంటి నివేసిన స్థలము కలదని సదరస్థలమును తూర్పు వైపున హద్దుదా రు ఆక్రమించి ఉన్నారని కావున తన స్థలమును సర్వే చేసి హద్దులు చూపించవలసిందిగా కోరుతూ ఒక అర్జీ వచ్చాయని ఆర్డీఓ తెలిపారు ఈ ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపి తక్షణమే పరిష్కారం ఎలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ఎంపీపీ రత్న ప్రసాద్ కు మాతృవియోగం



రేపల్లె సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : చెరువుపల్లి మండలం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు మత్తి దివాకర రతన్ ప్రసాద్ కు మాతృ యోగం కలిగింది. సోమవారం విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏ ఊరు గణేష్ నగరం మండలంలోని తూర్పు పాలెం లో నివాసముంటున్న మత్తి దివాకర్ రథం ప్రసాద్ ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు

మతి దివాకర్ రతన్ ప్రసాద్కు సానుభూతి తెలియజేశారు . వైఎస్ఆర్సిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి వైసీపీ నాయకులు అల్లం శెట్టి శ్రీనివాసరావు మట్టి దివాకర్ రత్న ప్రసాద్ గృహానికి వెళ్లి సానుభూతిని తెలియజేశారు వీరి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నుండి రామన్ పాడు వరకు రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేయండి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఆత్మకూరు నుండి రామన్ పాడు వరకు తాత్కాలికగా రోడ్డు మరమ్మతులు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు కార్యదర్శి ఎం ఆంజనేయులు ఉపాధ్యక్షులు ఎస్.అజయ్. ఆర్.దేవన్న. లు డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు నుంచి మదనాపురం మీదుగా మధ్య ఉన్న ఊక చెట్టు వాగు పై తీవ్రంగా వరదరావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఆత్మకూరు నుండి కొత్తకోట వనపర్తి వెళ్లాల్సిన ప్రయాణికులు రామన్పాడ్ డ్యామ్ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది, ఈ దారి కూడా తీవ్రమైన గుంతలు ఒంపులు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఆత్మకూరు నుండి కొత్తకోట వెళ్లడానికి రెండు గంటల సమయం పడుతున్న పరిస్థితి ఉంది కావున ఈ రహదారిని తాత్కాలికంగా మరమ్మతులు చేసి రాకపోకలకు అణువుగా మార్చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ గా ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నాం. వరద సహాయనిది నుంచి తక్షణమే కలెక్టర్ గారు నిధులు వెచ్చించి. పనులు చేపట్టాలని కోరారు. మదనాపూర్ బ్రిడ్జి ఏండ్లు గడుస్తున్న పూర్తి చేయడం లేదని విమర్శించారు. హయం లో చేపట్టిన పనులు కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం వచ్చింది 10నెలలుఅవుతున్న అసంపూర్తి గానే కొనసాగుతున్నాయని దుయ్య యబట్టారు దింతో అమరచింత ఆత్మకూరు సీసీ కుంట మండలాల ప్రజలు తీవ్ర ఇక్కట్ల కు గురి అవుతున్నారు. రామన్ పాడు పామాపురం రోడ్డులు ప్రయాణం ప్రాణాలతో చెలగాటమని ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ మంత్రులు స్పందించి. రామన్ పాడు మరియు పామాపురం రోడ్లను మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి: బిఎస్పి డిమాండ్




అమరచింత సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 2014 లో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీ జరిగిన సందర్భంలో. ఉమ్మడి మాగనూర్ మండలంలో ముడుమల్ దొడ్డి సర్వేనెంబర్ 68లో అక్రమంగా ప్రభుత్వ భూమిలో 15 మంది అక్రమంగా అసైన్మెంట్ కమిటీలో పేర్లు ఎక్కించుకొని, పట్టా పాస్ పుస్తకాలు పొందడంతో పాటు రైతుబంధు పీఎంకిసాన్ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రభుత్వ సొమ్మును లబ్ధి పొందడం జరిగింది కాబట్టి ఈ విషయంపై ప్రభుత్వపరంగా చర్య తీసుకుని ప్రభుత్వ సొమ్మును తిరిగి ప్రభుత్వానికి అప్పజెప్పాలని కృష్ణా మండల డిప్యూటీ తహసిల్దార్ నాగేంద్రప్రసాద్ గారికి జ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ వినతి పత్రం అందజేయడం జరిగింది.

# వరదల వలన నష్టపోయిన రైతులకు సంఘం డైరీ పశువుల దాన పంపిణీ



రేపల్లె సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా కృష్ణా నదికి ఎగువ నుండి రేపల్లె మండలానికి వరద రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని పెనుమూడి రావి అనంతరం గ్రామంలో వరదల వలన నష్టపోయిన రైతులకు సంఘం డైరీ వారి పశువుల దానాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు సంఘం డైరీ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో సంఘం డైరీ డైరెక్టర్ ఎన్ వి కె ప్రసాద్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురలీధర్ రావు మాజీ కౌన్సిలర్ పంతాన్ని సాయికుమార్. కేసన రామకృష్ణ ముప్పాల శ్రీనివాసరావు కొక్కిలిగడ్డ ధనుంజయ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : గ్రేటర్ వరంగల్ పరిధి 65వ డివిజన్ దేవన్నపేటకు చెందిన సందెల. మాణిక్యం అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ 65వ డివిజన్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షులు పోలేపాక అశోక్. సంధ్యల మాణిక్యం పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.5వేలు. అందజేశారు.ఈ కార్యక్రమంలో (కట్ల రాజు.పోలీస్.)ఎస్సీ సెల్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు నందిపాక భాస్కర్ సందెల మోహన్ గ్రామ ప్రధాన కార్యదర్శి. నందిపాక కుమార్. గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు సందెల. కొర్నేల్ కందుకూరి ప్రవీణ్ కుమార్. కరుణాకర్.మేకల అరుణ్ కుమార్. అరుణ్ చంటి. కిరణ్.తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు.



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : వరద బాధితులకు అండగా నిలుస్తూ తన వంతు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఒక నెల వేతనం విరాళం ప్రకటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు తన వంతు సాయంగా ఒక నెల వేతనం రూ. 2,75,000 సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందుకే తన వంతుగా నెల జీతం విరాళం ప్రకటిస్తున్నట్లు ఒక ప్రకటన లోతెలిపారు.

# తెలంగాణ పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన బీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.. మరియు వీరితో పాటు చేవెళ్ళ నియోజక వర్గం లోని శంకర్ పల్లీ, షాబాద్ , నవాబ్ పెట్ ,మొయినాబాద్ , చేవెళ్ళ మండలంలో నీ భారీ సంఖ్యలో పెద్దలు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు......

# ఎండోమెంట్ ఉద్యోగి జి సుందరంకు సతి వియోగం



రేపల్లె సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మండలంలోని ఎండోమెంట్ డిపార్టు మెంటులో పనిచేస్తున్న గోవ తోటి సుందరం సతీమణి గవతోటి జ్యోతి సోమవారం గుండెపోటురావటం తో కుటుంబ సభ్యులు వైద్యశాల కు తీసుకొని వెళ్లడంతో డాక్టర్ వైద్యసేవలు అందిం చేందుకు చర్యలు తీసుకోను చుండగా జోతి 59సంవత్సరములు మృతి చెందారు. మృతురాలికి భర్త 2 కుమారులు ఉన్నారు . మృతదేహాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ జి ,ప్రశాంత్ కుమార్, గడ్డం రాధాకృష్ణమూర్తి,అల్లం శెట్టి శ్రీనివాసరావు,మాజీ రాజ్యసభసభ్యుడు మోపిదేవి వెంకటరమణ రావు మిషియన్ కాంపౌండ్ సభ్యులు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబసభ్యుల కు సానుభూతిని తెలియజేశారు

# వరద ముంపు బాధిత 31 పంచాయతీలకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



కొయ్యలగూడెం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కోయ్యలగూడెం మండలం లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ముంపు బాధిత పంచాయితీలకు ప్రకటించిన విరాళాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు 31 పంచాయతీలకు పోలవరం నియోజకవర్గంలో ఆయా పంచాయతీ సర్పంచులకు అందజేశారు. వరదల సమయంలో వయసు లెక్కచేయకుండా ప్రజల కోసం రాత్రనకా పగలనకా కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధితులకు ఎంతో అండగా ఉంటూ వారిని కాపాడుతున్నారని బాలరాజు అన్నారు .ఇది ఇలా ఉండగా గతంలో పంచాయతీ నిధులు కూడా స్వాహా చేసిన ప్రభుత్వం వరద పీడిత ప్రాంతాలకు ఎటువంటి సహాయం చేయకుండా



చేస్తున్న వారిపై విషప్రచారం చేస్తున్నారని చిర్రి బాలరాజు మండిపడ్డారు. ఇటువంటి క్లిష్ట సమయంలో రాజకీయాలకు తావు లేకుండా అందరూ సహృదయంతో కష్టాల్లో ఉన్నవారికి సాయపడటమే అసలైన మానవత్వం అని బాలరాజు అన్నారు. అనంతరం నియోజకవర్గంలో 31 మంది సర్పంచులకు చెక్కులు పంపిణీ చేశారు. గతంలో పంచాయతీలకు ఎటువంటి నిధులు కేటాయించకపోగా ఉన్న నిధులు ప్రభుత్వం లాక్కున్న రాని ఇప్పుడు పవన్ కళ్యాణ్ సోంత డబ్బులు పంచాయతీలకు నిధులుగా ఇవ్వటం చాలా హర్షనీయంగా ఉందని అన్నారు... ఈ కార్యక్రమంలో జనసేన ఏడు మండలాల అధ్యక్షులు, టిడిపి మండల అధ్యక్షులు, బిజెపి మండల అధ్యక్షులు, జనసేన వీర మహిళలు సర్పంచులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# పెద్దపూర్ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం

## బీజేవైఎం పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కంకణాల జ్యోతిబసు



జూలపల్లి, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : పెద్దాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాల లోని వి త్రివేణి మేడం కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు వచ్చినందున కంకణాల జ్యోతిబసు బీజేవైఎం పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గ్రామంలో ఉన్న ప్రాథమిక స్కూల్ కి వెళ్లి త్రివేణి మేడం ని ఘనంగా శాలువతో సన్మానించి స్వామి వివేకానందుని జీవిత పుస్తకాన్ని తనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, గొడ్డన్న గంగయ్య, వి కనక శేఖర్, జక్కని ఉమేష్, చెరుకు భూమయ్య, మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# ఊహించని వరదలు, అధిక వర్షపాతం, విపత్తులతో సామాన్యుడి జీవనం అతలాకుతలం అయ్యింది

-చంద్రబాబు వయస్సు, ఆరోగ్యం ఏది లెక్కచేయకుండా

సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారు

-రైతన్నలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది

- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ముంపు ప్రాంతాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు. సోమవారం ఉదయం కంచికచర్ల మండలంలోని గని అత్కూరు, కొత్తపేట గ్రామాల్లో సౌమ్య పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ప్రభుత్వ యంత్రాంగం, మంత్రులు, శాసనసభ్యులు.. బాధితులకు భరోసా కల్పించి సహాయక కార్యక్రమాలలో నిమగ్నమయ్యారన్నారు. ఫుడ్, వాటర్ సకాలంలో అందడంపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారన్నారు. మున్నేరు కృష్ణ వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో యేటిపట్టులో అనేక గ్రామాలు దెబ్బతిన్నాయన్నారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాదాపు 16 వేల హెక్టర్ల పంట నష్టం జరిగిందని అధికారులు వివరించినట్టు తెలిపారు.పత్తి, మిర్చి, మినుము, పెసర నువ్వులు ఇలా పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిందని రైతన్నలెవ్వరూ అధైర్య పడవద్దని కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా ఈ సమస్యలన్నింటిని తీసుకెళ్తానని వారికి భరోసా ఇచ్చారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లను అధికారులు నమోదు చేస్తున్నారరని అన్ని విధాల అందరిని ఆదుకునే



బాధ్యత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుంటారని వారికి ధైర్యం చెప్పారు. వరదల సమయంలో విపత్కర పరిస్థితులలో నియోజకవర్గంలోని మండలాలలో మరియు పట్టణంలో ఎక్కడికక్కడ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి వరద బాధితులకు మౌలిక సదుపాయాలను మరియు భోజన ఏర్పాట్లకు ఎక్కడ అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షణలో నిమగ్నమై పనిచేసిన ఎన్డీఏ కూటమి నేతలు అధికారులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలను తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సహాయక కార్యక్రమాల్లో మరింత ముందుకెళ్తాం

-వరద ప్రభావిత ప్రాంతం కృష్ణలంకలో పర్యటించిన

-రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార,

పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మాకేం కాదు.. ప్రస్తుతం మమ్మల్ని బాగా చూసుకునే ముఖ్యమంత్రి, మంత్రులు ఉన్నారు.. అంటూ మేము ఎక్కడికి వెళ్లినా ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.. ఆ విశ్వాసమే, ఆ నమ్మకమే సహాయక చర్యలను మరింత ముమ్మరంగా చేపట్టేందుకు మమ్మల్ని ముందుకు తీసుకెళ్తోంది అని రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంత్రి సోమవారం విజయవాడ, కృష్ణలంకలోని 21వార్డు ఆర్చ్ వీధి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి.. బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ చర్యలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భారీ వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి సహాయం అందించాలనే కృత నిశ్చయంతో ఉందని.. ఈ రోజు నుంచి నష్ట అంచనాలను రూపొందించేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ నివేదిక ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూస్తుందని.. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇళ్లకు, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలకు వాటిల్లిన నష్టాలను ప్రత్యేక యాప్ లో నమోదు చేసి, సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. మీరు ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు కృషిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వ సూచనలను తూచా తప్పకుండా పాటించాలని.. అంటురోగాలు వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం అప్రమత్తం చేస్తున్నందున ఆ సూచనలను పాటించాలని కోరారు. ఓ గొప్ప యజ్ఞంలా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయని వదంతులను నమ్మవద్దని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ప్రతి చిన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటోందని.. ఎన్ని విధాలుగా సహాయపడాలో అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

# గణేష్ నిమజ్జనం సంబంధించి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు తీసుకోవాలి......

## రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి హే లా షా రాన్



రేపల్లె సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి బి ఎస్ హే లా షారోన్ అన్నారు సోమవారం స్థానిక రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూవినాయక చవితి అనంతరం నుండి వినాయక విగ్రహాల నిమర్జనాలు మొదలవుతాయి. నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేందుకు వీలుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రత్యేక ఏర్పాట్లపై పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు తెలియచేసారు.విగ్రహాల నిమజ్జనాలలో ఎలాంటి అపశ్రుతులు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా, ప్రమాదాలు సంభవించకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జన సమయంలో చిన్న పిల్లలను, మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించరాదన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, ఫ్లడ్ లైట్లు, లైఫ్ జాకెట్లు, నాటు పడవలు మొదలైనవి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాలు నిమర్జనం చేసే ప్రతి చోట కూడా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. కృష్ణా నదిపై ఉన్న పెనుమూడి వారధి ముఖ్యమైన ప్రాంతాలని, ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఈ ప్రాంతాలలోనే నిమర్జనాలు చేస్తారన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. విగ్రహాల నిమర్జనానికి క్రేన్ లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. ఫ్లడ్ లైట్ లు ఏర్పాటు చేశామని, నిమర్జనానికి వచ్చే భక్తులకు ట్రాఫిక్ పరంగా, శాంతిభద్రతలపరంగా ఎటువంటి విఘాతం కలగకుండా అన్ని చర్యలుతీసుకుంటున్నామన్నారు.వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు ప్రతిష్టించుకున్న విగ్రహాలను కాలువలు, చెరువులు, నదుల వద్ద నిమర్జనం చేసే ప్రాంతాలను ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు ముందుగానే గుర్తించి, అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని తెలిపారు. నిమర్జనం కోసం వచ్చే భక్తులు, విగ్రహాలు ప్రతిష్టించిన కమిటీ వారు పోలీసు వారు సూచించిన నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించి పోలీస్ వారికిసహకరించాలన్నారు. పోలీసు వారు సూచించే సూచనలు ప్రజల సౌకర్యార్థమేనని గ్రహించి, పోలీసులతో స్నేహంగా మెలుగుతూ ప్రతి విషయంలో సహకరించి, గణేష్ చతుర్థి పండుగను ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు పట్టణ సీఐ మల్లికార్జున రావు రూరల్ సీఐ సురేష్ బాబు రేపల్లె మండలం ప్రత్యేక అధికారి పానకాలరావు నదీ పరివాహక ప్రాంత అధికారి నాగేశ్వర నాయక్ పంచాయతీ కార్యదర్శులు డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల నష్టపరిహారం చెల్లించండి: ఏ ఐ కె ఎస్ డిమాండ్



అమరచింత సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు నష్టాన్ని చదివి చూశారని తెలంగాణ రైతు సంఘం నాయకులు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత తహసిల్దార్ కార్యాలయంలో రైతుల కష్టాలను తహసిల్దార్ రమేష్ రెడ్డికి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసిన సందర్భంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అమరచింత మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా రైతు నష్టపోయారని నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రవి సీజన్లో రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని,ం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రైతులకు డ్రిప్పు పరికరాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అబ్రహం భాస్కర్ తిరుపతయ్య ఆనంద్ కుమార్ విములన్న రాములు తోపాటు బధ్యాయక్ నాయక్ పాలెం శ్రీనివాసులు పలువురు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి బా పూలే హైదరాబాద్ ప్రజాభవన్ లో ప్రతి శుక్రవారం,మంగళవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం

ఈ నెల (సెప్టెంబర్ 11) కు వాయిదా వేసినట్లు ప్రజాపాలన ప్రత్యేక అధికారి డి.దివ్య తెలిపారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి సందర్భంగా ఈ నెల 10 న ప్రజాభవన్ లో 16 వ కేంద్ర ఆర్థిక సంఘం తో ముఖ్యమైన సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ప్రజావాణి ని బుధవారానికి మార్చినట్లు, ఈ విషయాన్నీ అర్జీదారులు గమనించగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సింగరేణి ప్రాతినిధ్య హెూదా పత్రాన్ని ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి అందచేసిన సింగరేణి సిఎండి బలరాం నాయక్....






రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : డిసెంబర్ 27 ,2024 న సింగరేణి లో సెక్రెట్ బ్యాలెట్ ద్వారా పటిష్టాత్మకంగా జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో 14,178 ఓట్లతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో మెజారిటీ 6 ఏరియాల్లో ఐఎన్టియుసి గెలవటం జరిగింది. దానికి సంధించిన 2 ఏళ్లకు ప్రాతినిధ్య హెూదా పత్రాన్ని గుర్తింపు పాత్రలను సోమవారం హైదరాబాద్ లో సింగరేణి భవన్ యందు సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఐ అర్ ఎస్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ (సి) హైదరాబాద్ డి. శ్రీనివాసులు చేతుల మీదుగా ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కి ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం తో పాటు ఉత్పత్తి ఉత్పాదకత మీద దృష్టి సారించి సింగరేణి ఎదుగుదలలో పాలు పంచుకోవాలని కోరారు. అంతే కాకుండా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ విజ్ఞప్తి మేరకు కార్మిక నాయకులకు త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని సి ఎం డి హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య ,జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్ , జనరల్ సెక్రెటరీ అక్రం , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు , సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ ,అర్జీ -1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ,అర్జీ -2 వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి ,అర్జీ - 3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి , భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బుచ్చయ్య , మందమర్రి వైస్ ప్రెసిడెంట్ భూమయ్య , బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ , కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం , ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు , ఇతర నాయకులు భీంరావు , మధుకర్ రెడ్డి , రఘుపతి రెడ్డి , రామారావు , మార్కండేయ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగులపల్లె లో మృతుని కుటుంబానికి పరామర్శ, బియ్యం అందజేత

పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.




జూలపల్లి, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : జూలపల్లి మండలంలోని, నాగులపల్లె గ్రామానికి చెందిన అరకండ్ల గంగయ్య ఇటీవలే అనారోగ్య కారణాల చేత మృతి చెందగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మృతుని కుటుంబానికి యాభై కిలోల బియ్యాన్ని అందించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నేనున్నా పౌండేషన్ నాగులపల్లి గ్రామ కోఆర్డినేటర్ లక్కాకుల శ్రీనివాస్, గొంటి శ్రీనివాస్, మల్లారపు అంజి, తెలుకుంట గ్రామ కోఆర్డినేటర్ మడ్డి శ్రీనివాస్ మరియు మృతుని కుటుంబ సభ్యులు అరకండ్ల లక్ష్మి, అరకండ్ల స్వామి, అరకండ్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

# 4 కోట్ల యూపీఐ మోసానికి పాల్పడిన 13 మంది సభ్యుల ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు,,

రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : శంషాబాద్ సిసిఎస్ పోలీసులు, సైబరాబాద్ కమిషనరేట్‌లోని కెపిహెచ్‌బి, మాదాపూర్ మరియు నార్సింగి పోలీసుల సహాయంతో రాజస్థాన్ నుండి 08-09-2024న 13 మంది సభ్యుల ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠా హై-టెక్ యూపీఐ మోసాలు మరియు మోసం పథకాల శ్రేణిలో పాలుపంచుకుంది, ఎం/ఎస్ ని మోసం చేసింది. బజాజ్ ఎలక్ట్రానిక్స్, ఒక ప్రసిద్ధ వ్యాపార సంస్థ, సుమారు ?4.00 కోట్లు. 1.72 లక్షల నగదు, 50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్, హైదరాబాద్ మరియు రాచకొండ కమిషనరేట్‌ల పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర మెట్రోపాలిటన్ నగరాల్లో అనేక మోసాలు మరియు చీటింగ్ కేసులు నమోదయ్యాయి, అన్నీ బజాజ్ ఎలక్ట్రానిక్స్‌కు సంబంధించినవి మరియు మొత్తం ?4.00 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. బజాజ్ ఎలక్ట్రానిక్స్ నుంచి సమాచారం అందుకున్న శంషాబాద్ సీసీఎస్ పోలీసులు, కేపీహెచ్‌బీ పోలీసులు, మాదాపూర్, నార్సింగి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు షోరూమ్‌లను సందర్శించి ఖరీదైన ఎలక్ట్రానిక్స్‌ను కొనుగోలు చేసినట్లు వారు గుర్తించారు. రాజస్థాన్‌లోని ఒక సహచరుడితో షోరూమ్ యొక్క యూపీఐ స్కానర్‌ను పంచుకోవడం ముఠా పద్ధతిలో ఉంది, అతను డబ్బును షోరూమ్‌కు బదిలీ చేస్తాడు. వస్తువులను డెలివరీ చేసిన తర్వాత, సహచరుడు బ్యాంక్‌లో ఛార్జ్‌బ్యాక్ ఫిర్యాదును దాఖలు చేస్తాడు, తద్వారా లావాదేవీ రివర్స్ అవుతుంది మరియు డబ్బు ముఠా ఖాతాకు తిరిగి వస్తుంది. ముఠా కార్యనిర్వహణ పద్ధతి. రాజస్థాన్‌కు చెందిన 20-25 సంవత్సరాల వయస్సు గల 13 మంది సభ్యులతో కూడిన ఈ ముఠా గుంపులుగా పనిచేసింది. కొందరు సభ్యులు హైదరాబాద్‌లో ఉండగా, వారి సహచరులు రాజస్థాన్‌లో ఉన్నారు. హైదరాబాద్‌లోని సభ్యులు అధిక-విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేయడానికి బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్‌లను సందర్శిస్తారు మరియు షోరూమ్ యొక్క క్యూఆర్ కోడ్‌ను రాజస్థాన్‌లోని వారి సహచరులకు పంపుతారు, వారు యూపీఐ ద్వారా డబ్బును బదిలీ చేస్తారు. వస్తువులను స్వీకరించిన తరువాత, వారు వాటిని విక్రయించి లాభాలను పంచుకుంటారు. డబ్బును బదిలీ చేసిన




అసోసియేట్ తర్వాత ఛార్జ్‌బ్యాక్‌ను అభ్యర్థిస్తూ మోసపూరిత ఫిర్యాదును దాఖలు చేస్తాడు, ఫలితంగా మొత్తం తిరిగి చెల్లించబడుతుంది. అరెస్టయిన ముఠా సభ్యులు. (1) సోమ్‌రాజ్ (2) సునీల్ (3) లక్ రామ్ (4)(శర్వాన్) (5) సోమరాజ్ (6) శివలాల్ (7) రమేష్ (8) శ్రవణ్ (9)పప్పు రామ్ (10) శ్రవణ్ (11) రాకేష్ (12) రమేష్ (13) అశోక్ కుమార్, వారి నేరాంగీకారాల ఆధారంగా, మోసంలో భాగమైన ? 1.62 లక్షల నగదు మరియు ? 50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముఠాపై నమోదైన నేరాలు. 1. సి ఆర్. నెం: 1032/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎన్ఎస్, సెక్షన్ 66(డి) కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్ స్టేషన్, యొక్క ఐటిఏ, 2. సి ఆర్. సంఖ్య: 1033/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎన్ఎస్, సెక్షన్ 66(డి) కుకట్పల్లి హౌసింగ్ బోర్డ్ పోలీస్ స్టేషన్ యొక్క ఐటిఏ, 3. సి ఆర్. నెం: 1187/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎంఎస్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ యొక్క సెక్షన్ 66(డి) ఐటిఏ, 4. సి ఆర్. నెం: 1191/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎంఎస్, మాదాపూర్ పోలీస్ స్టేషన్ యొక్క సెక్షన్ 66(డి) ఐటిఏ 5. సి ఆర్. నం: 1332/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎన్ఎస్, ఎస్ఈసి 66(డి) ఐటిఏ ఆఫ్ నార్సింగి పోలీస్ స్టేషన్, 6. సి ఆర్. సంఖ్య: 737/24 ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్, 7. సి ఆర్. నెం: 749/2024 యు/ఎస్ 318(4), 303(2) బి ఎం ఎస్, ఎస్ఈసి 66(డి) మధురానగర్ పోలీస్ స్టేషన్ యొక్క ఐటిఏ, 8. సి ఆర్. నెం: 578/2024 యు/ఎస్ 318(4), 303(2) బిఎన్ఎస్, ఎస్ఈసి 66(డి) ఐటిఏ ఆఫ్ జెడ్చర్ల పోలీస్ స్టేషన్, 9. సి ఆర్. నెం: 1537/24 సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ రాచకొండ, 10. సి ఆర్. నెం: 1538/24, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ రాచకొండ, ఈ కేసుల్లో నిందితులందరినీ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కోసం న్యాయస్థానంలో హాజరుపరిచారు. శంషాబాద్ సీసీఎస్ టీమ్, సారథ్యంలోని ఎంపవన్ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్), డిఐ కెపిహెచ్‌బి, డిఐ నార్సింగి, మరియు డిఐ మాదాపూర్, ఎసిపి సిసిఎస్ శశాంక్ రెడ్డి మరియు కళింగరావు మార్గదర్శకత్వంలో మరియు డిసిపి క్రైమ్స్ పర్యవేక్షణలో కె నర్సింహ, ఐపీఎస్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఐపీఎస్ ఆదేశాలతో నిందితుడిని పట్టుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్ లో భాగస్వాములైన వారినీ ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు. కె. నర్సింహ, ఐపీఎస్. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్..

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 199 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా



అధికారులు కృషి చేయాలని తెలిపారు. రుణ మాఫీ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల పొలాల వద్దకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భవనాలు, ఇండ్లు దెబ్బతిన్నట్లయితే వివరాలు ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గాయపడిన కుటుంబానికి మాజీ సీఎం వైయస్ జగన్ సాయం

-ఐదు లక్షలు చెక్కును అందించిన మాజీ స్పీకర్ తమ్మినేని

-ఎనన్సియో ఫార్మా కంపెనీ యాజమాన్యంపై చర్యలేవి?

-సరైన భద్రత చర్యలు చేపట్టకపోవడంతోనే 17 మంది మృతి

-బాధిత కుటుంబాలకు అండదండగా నిలిచిన వైఎస్ జగన్

-మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల పార్టీ తరపున సాయం

-మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : గత నెల ఆగస్టు 21వ తేదీన అచ్యుతాపురం సేజ్ లో గల ఎనెన్షియో ఫార్మా కంపెనీలో జరిగిన విషాదకర ఘటన 17 కుటుంబాల్లో అంతులేని ఆవేదనను మిగిల్చిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. అదే ప్రమాదంలో మృతి చెందిన ఆమదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందిన పైడి రాజశేఖర్ కుటుంబాన్ని మరో మారు సోమవారం తమ్మినేని పరామర్శించారు. తమ పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. మృతిచెందిన వాళ్లకి ఐదు లక్షలు , ప్రమాదం బారిన పడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. ఆ మేరకు ఐదు లక్షల రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి తమ్మినేని సీతారాం అందించారు. మానవత్వం మూర్తీభవించిన మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకొని, మిగిలిన రాజకీయ పార్టీలు కూడా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు. గాయపడిన మనసులకు మానవత్వంతో సాయం అందించాలన్నారు.ఇది రాజకీయ పార్టీల కనీస బాధ్యత అన్నారు. 17 ప్రాణాలను పొట్టన పెట్టుకున్న అనన్షియో కంపెనీ యాజమాన్యంపై ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కనీస చర్యలకు ఉపక్రమించకపోవడం ఘోరం అన్నారు. కంపెనీ యాజమాన్యం పరిశ్రమలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవటమే, ఇటువంటి పరిణామానికి దారి తీసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోట గోవిందరావు మాజీ డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ స్థానిక ఎంపీటీసీ తాంగ్ర ధనుంజయరావు బెండి జయరాం వసంత, తమ్మినేని వేణు ఎన్ని రామచంద్రయ్య గురుగుబెల్లి అప్పలనాయుడు కుటికుప్పల సన్యాసిరావు మన్మధరావు చంద్రయ్య బొడ్డేపల్లి అనిల్ స్థానిక నాయకులు హరనాథ్ కి%శీ%తలి సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల ప్రతిష్టించిన గణనాథుని పూజలు...

ఘనంగా నిమజ్జనానికి తరలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్- మనాలి...



రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : వినాయక చవితి సందర్భంగా పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల ప్రతిష్టించిన, గణనాథుని పూజల అనంతరం సోమవారం ఘనంగా నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం నుంచి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్- మనాలి దంపతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గణనాథుని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు డోలు, కళా బృందం ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే డప్పు వాయిస్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. నిమజ్జన శోభయాత్రలో



ఎమ్మెల్యే దంపతులు, పార్టీ శ్రేణులు ఆనందోత్సవాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి బ్రిడ్జి సమీపంలోని నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గ్రామంలో ఉన్న సమస్యలను గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుంటూ, జనగామ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్...





రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో సోమవారం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. వర్షా కాలం కావడంతో గ్రామంలో ఉన్న సమస్యల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్ లైట్స్, మంచినీటి సదుపాయం తదితర కనీస సదుపాయాల గురించి ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్పొరేషన్ తరఫున శానిటేషన్ విధులను ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. గ్రామంలో పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. అంతేకాకుండా జనగామ గ్రామాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన పురుమల్ల



కరీంనగర్,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లి గ్రామంలోని వినాయకుని పూజలో పాల్గొని, తర్వాత గ్రామంలో (ఎస్డిఎఫ్ ) నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో... కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోడూరి శ్రీనివాస్ గౌడ్, మునగాల శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని గణేష్ గౌడ్, సంజీవ్, రవి, రాజ్ కుమార్, రాయమల్లు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# విజ్ఞాన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం పంపిణీ.



పొన్నూరు సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన యూనివర్సిటీ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలోని వరద ప్రభావిత కాలనీల్లో ఆహారం, బ్రెడ్, నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ మాట్లాడుతూ యూనివర్సిటీలోని 250 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి విజయవాడ సిటీ లోని చిన్ని నగర్, అజిత్ సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పీస్టీ నగర్, వైఎస్ఆర్ కాలనీ, ఆంధ్రప్రభ కాలనీ, తోట వారి వీధి, సింగ్ నగర్ కాలనీలోని ప్రజలకు బ్రెడ్ ప్యాకెట్స్, రైస్ ప్యాకెట్స్, గుడ్లు, నిత్యవసర సరుకులు అందజేశారు. మరి కొంతమంది విద్యార్థులు తాడేపల్లి లోని పలు కాలనీలలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాల సర్వే లో పాల్గొన్నారు. కష్ట సమయంలో వరద బాధితులకు ప్రజలందరూ బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ప్రజలు పడుతున్న కష్టాలు ఎవరికీ రాకూడదన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. వరద సహాయక చర్యల సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి నాగభూషణ్, రిజిస్టార్ డాక్టర్ ఎమ్మెస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్స్, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి....

### -వినాయక మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలి...

### -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....



రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ :వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్ సూచించారు. మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ కేంద్రం లోని చింతపండు వాడ ఏరియా లోని సిద్ధి వినాయక, 100 ఫీట్ రోడ్ లోని అంజనీ పుత్ర గణేశ్ మండపంతోపాటు మరి కొన్ని ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆదివారం రాత్రి సందర్శించి,భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో



ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ ఇచ్చిన నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాట్లును పరిశీలించారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ వెంట మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఉన్నారు.

## నిమజ్జన ప్రాంతంలో పోలీసుల భద్రత ఏర్పాట్లు: ఎస్ఐ



వేటపాలెం,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మండలంలో అధికంగా నిమజ్జనం జరిగే పొట్టి సుబ్బయ్య పాలెం సముద్రతీరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం విగ్రహాల నిమజ్జనం జరిగే తీరంలో ఎస్ఐ సిబ్బందితో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏస్ఐ మాట్లాడుతూ నిమజ్జన ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సజావుగా సాగిపోయేందుకు వీలుగా సముద్ర తీరంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సిబ్బందికి, మెరైన్ పోలీసులకు తెలిపామన్నారు. అలాగే గజ ఈతగాళ్లను నియమించి, లైఫ్ జాకెట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. నిమజ్జన కార్యక్రమంలో వేటపాలెం మండలం తో పాటు చుట్టుపక్కల పల్లి మండలాల నుంచి ఇక్కడికి ఎక్కువగా భక్తులు విగ్రహం తరలిస్తారు కాబట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## రుక్మాపూర్ పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



చొప్పదండి,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : చొప్పదండి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో కాళోజి నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని పురస్క రించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపు నూరి శ్రీధర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ...కాలోజి నారాయణరావు సేవలను కొనియాడారు,నిజాం కాలంలోని రజాకారులపై మరియు ఆంధ్ర ఆంధ్ర పెత్తందారులకు వ్యతిరేకంగా రాసిన కవితలను తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కొరకై తాను చేసిన కృషిని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో గట్టు శ్రీవాణి,సముద్రాల అంజయ్య,సంఘంభట్ల సురేందర్,మాధవరపు శారద,బండపల్లి మల్లికార్జున్,సుంకే ఉమాదేవి,సీఆర్పీలు రమేష్,సురేందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు మహిళ ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ.



పొన్నూరు సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా మంగళగిరిలోని వరద బాధితులకు ఆహార అందించే నేపథ్యంలో పొన్నూరు పట్టణ 25వ వార్డు తెలుగుదేశం మహిళా నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం ఆహార పొట్లాలు ప్యాకింగ్ చేసి తరలించారు. వరద బాధితులకు తమ వంతుగా ఆహారం అందజేస్తున్నట్లు రమాదేవి తెలిపారు. పట్టణంలోని మరికొన్ని వార్డుల ప్రజలు దాతృత్వంతో ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# రేటిఫైడ్ సేఫ్టీ అధికారి లేకుండానే అర్ ఎఫ్ సి ఎల్ నడవడం, ప్రమాదాలు జరిగితే చేతులు ఎత్తీయేడం అలవాటుగా మారింది...

### అర్ ఎఫ్ సి ఎల్ లో జీరో లిక్విడ్ డిస్చార్జ్ (జెడ్ ఎల్ డి ప్లాంట్) ఏర్పాటు చేయాలని, గత కొన్నేళ్లుగా పోరాడుతున్న పట్టించుకోని యాజమాన్యం....

### అదనపు కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన మద్దెల దినేష్ ,ఏం.ఏ గౌస్ లు....






రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రామగుండం ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (అర్ ఎఫ్ సి ఎల్) నుండి నేరుగా పైప్ లైన్ ద్వారా రసాయనాలతో విషపూరితమైన నీరు గోదావరి నది లోకి, మున్సిపల్ మురుగు కలువలకి వదలడం వల్ల గోదావరి నది మొత్తం కలుషితమవుతుందని, మున్సిపల్ మురుగు కాల్వల కెమికల్, స్టోర్మ్ వాటర్ ద్వారా ప్రజలకు ప్రమాదం జరుగుతుందని ఆర్ ఎఫ్ సి ఎల్ నీరు గోదావరిలో కలవకుండా చూడాలని, గత కొన్నేళ్లుగా అర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం ఫ్యాక్టరీ లోనే జడ్.ఎల్.డి (జీరో లిక్విడ్ డిశ్చార్జ్) ప్లాంట్ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం తగు ఆదేశాలు జారి చేయాలని, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్యల దినేష్, ఏఐటీయూసీ కాంట్రాక్ట్ విభాగం గౌరవాధ్యక్షులు ఎం.ఏ గౌసులు సోమవారం జిల్లా అదనలకు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, గతం నుండి జెడ్ ఎల్ డి ప్లాంట్ ఏర్పాటు చేయాలని మా వంతుగా పోరాడుతున్నామని, కానీ అర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అర్ ఎఫ్ సి ఎల్ నిర్లక్ష్యానికి నిదర్శనం మరోసారి రుజువు చేసుకుందని శుక్రవారం రోజున అర్ఎఫ్ సి ఎల్ యాజమాన్యం కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాలు ప్రకారం వారి పరిశ్రమ నుండి జెడ్ ఎల్ డి ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి ,గోదావరి లోకి కానీ మురుగు కాల్వలోకి కెమికల్, స్టోర్మ్ వాటర్ పంపాలి, కానీ అలాంటివి ఏమి నియమనిబంధనలు పాటించకుండా నిబంధనలకు వ్యతిరేకంగా, అర్ ఎఫ్ సి ఎల్ యాజమాన్యం నేరుగా కెమికల్ వాటర్ (స్టోరం వాటర్) ను నేరుగా రసాయనాలతో కూడిన నిరు గోదావరిలోకి వదులుతుందన్నారు. అయితే శుక్రవారం రాత్రి సుమారు 7:00 గంటలకు నేరుగా అర్ ఎఫ్ చి ఎల్ కెమికల్ తో కూడిన నిరును మున్సిపల్ మురుగు కల్వలకి వదలడం వల్ల అవి గోదావరిఖని 7ఎల్ఈపీ, సంజయ్ గాంధీనగర్, నాలలకు చేరుకొని అక్కడి నుండి స్థానిక సెవెన్ ఎల్ఈపి ప్రక్కనున్న గ్లోబల్ వాసరీస్ వద్ద గల ఆర్ ఎఫ్ సి ఎల్ అవుట్లెట్ నుంచి సంజయ్ గాంధీనగర్ అవుట్లెట్ నుండి పెద్ద ఎత్తున కెమికల్ వాటర్ విట్టల్ నగర్, ఫైవ్ ఇంక్లైన్, సేవన్ ఎల్ఈపీ కాలనీ, తో పాటు మూడు డివిజన్ల ప్రజలు అతలాకుతలం అయ్యారన్నారు. ఇట్టి కెమికల్ వాటర్ తో సంజయ్ గాంధీ నగర్, ఒడియా కాలనీ, కళ్యాణ్ నగర్, ఎన్టీఆర్ నగర్, ఉల్లిగడ్డల బజార్,కాకతియ నగర్, సీతానగర్, కూరగాయల మార్కెట్ ఏరియా, లెనిన్ నగర్ వాసులు వాసనతో ఉక్కిరి బిక్కిరి అయ్యారని పేర్కొన్నారు.కెమికల్ వాటర్ నుండి అమోనియా గాలిలో కలవడం వల్ల ప్రజల కళ్ళ మంటలతో అనేకరకాలుగా ఇబ్బందులు పడ్డారని, ప్రజలు ముఖానికి గుడ్డలు కట్టుకొని బయ భ్రాంతులకు గురయ్యారని అన్నారు.అదే విధంగా అతిపెద్ద అర్ఎఫ్సిఎల్ సంస్థ అయినప్పటికి రెటిఫైడ్ సేఫ్టీ అధికారి లేని కారణంగానే ప్రమాదాలతో పాటు కలుషిత,రసాయనాలతో కూడిన నీరు గోదావరి లోకి కానీ, మున్సిపల్ మురుగు కల్వలోకి ప్రేవేశిస్తున్నాయని, దాని వల్ల ప్రజల ప్రాణాలకు భారి ముప్పు ఉందని ఏదైనా ప్రాణ నష్టం జరిగితే అర్ ఎఫ్ సి ఎల్ సీఈఓ, సిజీఎం ఓ%ఉ%ఎం బాధ్యత వహిస్తారా అని ప్రశ్నించారు...? ఇప్పటికైనా ఆర్ఎఫ్సీఎల్ యాజమాన్యం జీరో లిక్విడ్ డిస్చార్జ్ (జెడ్ ఎల్ డి) ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రెటిఫీడ్ సేఫ్టీ అధికారి నియమించాలని డిమాండ్ చేశారు. ఇలాంటివి మరల పునరావృతమైతే ఆర్ఎస్ఎల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.అర్ ఎఫ్ సి ఎల్ కలుషిత రసాయనాల కూడిన నీరు మురుగు కల్వలకి వదిలి ప్రజలకు నానారకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో మరల తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఫిర్యాదు చేస్తామని దినేష్ హెచ్చరించారు.

## జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపర్డెంట్ గా పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి.



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ ఇంచార్జ్ సూపరిండెంట్ గా డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంచార్జ్ సూపరిండెంట్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న వనరులతోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని భవిష్యత్తులో ఉన్నత అధికారుల దృష్టికి ఈ హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మేము మా సిబ్బంది పని చేస్తామని దానికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం హుజరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ లో సజ్జనగా విధులు నిర్వహిస్తున్నానని కలెక్టర్ ఆదేశాల మేరకు జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ ఇన్చార్జి సూపర్డెంట్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు..

## తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రజలు సహకరించాలి



నార్పల, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : పంచాయతీ సెక్రెటరీ అశ్వత్తమ నాయుడు అంగట్లో అన్ని ఉన్నాయి, అల్లుడి నోట్లో శని అనే విధంగా తయారయింది పులసల నూతల గ్రామస్తుల పరిస్థితి. పులసలనూతల గ్రామంలో పంచాయతీకి చెందిన 2 బోర్లలో నీరు పుష్కలంగా ఉంది. అయినా కొందరి గ్రామస్తుల అనాలోచిత చర్యల వల్ల గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తింది. పులసలనుతల గ్రామంలో ప్రజలు కొందరు అనాలోచితంగా పంచాయతీ నీటిని వాడకం వల్ల గ్రామంలో ఎగువ భాగాన ఉన్న కుటుంబాలకు తాగునీరు సరఫరా కాని పరిస్థితి నెలకొంది. సోమవారం పులసల నూతల గ్రామానికి చెందిన ప్రజలు స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయానికి చేరుకొని తమ గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడుకు తెలియజేశారు. పంచాయతీకి చెందిన బోర్లలో పుష్కలంగా నీరు ఉందని, అయినను తాగునీటి సమస్య ఏర్పడిందని సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అశ్వర్థ నాయుడు, గ్రామీణ తాగునీటి సరఫరా అధికారి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పులసలనూతల గ్రామంలో నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బోర్లలో నీరు ఉన్న కొందరి అనాలోచిత పనుల వల్ల సమస్య ఉత్పన్నం అవుతోందని తెలిపారు. అవసరం మేరకు కొత్త పైప్ లైన్ వేస్తామని, గ్రామస్తులు సహకరించాలని కోరారు. లేకుంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి: ఎంపీ డీకే అరుణ

### నర్వలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఎంపీ



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆమె బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు ఉపసర్పంచ్ అన్ని బిజెపి పార్టీకి సంబంధించిన అభ్యర్థులను పోటీలో నిలబెట్టి గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామంలో కొత్తగా సభ్యత్వం తీసుకునే వారి సంఖ్యను పెంచాలని ఆమె అన్నారు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆమె పార్టీ కోసం కష్టపడాలని సూచించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ నర్వ మండలంలో బిజెపి పార్టీని అన్ని పార్టీల కన్నా సభ్యత్వ నమోదులో ముందు వరుసలో నిలబెడతామని హామీ ఇచ్చారు. బిజెపి కార్యకర్తలు స్వార్థ రహిత కార్యకర్తలుగా పని చేస్తారని దేశం హితం కోసం కార్యకర్తలు పనిచేస్తారని ఆయన అన్నారు. ఎంపీ అరుణ ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు పరిగెడుతుందని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అన్నారు. అనంతరం సభ్యత్వం తీసుకున్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత బంధువు ఇవ్వకపోతే ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఇల్లంతకుంట మండలంలో దళితబందు సాధన సమితి ఆధ్వర్యంలో దళితబందు రెండవ విడత నిధులు మంజూరు చేయాలనీ స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద వినూత్న నిరణసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది గత 9 నెలలుగా దళితబందు నిధుల కోసం అనేక కార్యక్రమలు చేసిన ప్రభుత్వం మాత్రమే ఏలాంటి చెలనం లేకుండా మూడు కోతుల లాగా వ్యవహరిస్తుంది మా దళితబందు బాధితుల బాధ ఈ ప్రభుత్వనికి కనబడుతలేదా వినబడుతా లేదా దీనిపై స్పందించడానికి మాటలు రావడం లేదా అనే విదంగా మూడు కోతుల బొమ్మలను ప్రదర్శన చేస్తూ మోకాళ్లపై మొఖరిస్తూ ప్రభుత్వన్ని వేడుకోవడం జరిగింది ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న దళితబందు రెండవ విడత నిదులను వెంటనే మంజురు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం లేని పక్షములో నియోజకవర్గంలోని దళితుల అందరం ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమలు చేసి ప్రభుత్వన్ని ఎండాగట్టే దిశగా ముందుకెళ్తాము అని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు కోలుగూరి సురేష్ మంద రాజేష్ కోలుగూరి నరేష్ ఆకాష్ బిక్షపతి రక్షిత్ రాకేష్ ప్రవీణ్ సరిత అర్జున్ తదితరులు పాలొగొన్నారు

## ఇల్లంతకుంట పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రతినిధిసెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట యందు తేదీ: 09. 09. 2024 రోజున పాఠశాలలో శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్క రించుకుని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కె. జయప్రకాష్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు సెప్టెంబర్ 9, 1914 లో నిజాం పాలనలోని బీజాపూర్ లో ఉన్న రట్టిహల్లిలో జన్మించారు. వీరి కుటుంబం చిన్నతనంలోనే వరంగల్లో స్థిరపడింది. భాషా ప్రాతిపదికన తెలుగు భాష మాట్లాడేవారికి తెలుగు రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటయ్యాక తెలంగాణలోని తెలుగు మరియు ఉర్దూ కలగలిసిన తెలంగాణ ప్రజల యాసను కొందరు గేలి చేశారు. దీనిని తెలంగాణ కవులు తీవ్రంగా విమర్శించారు. అందులో ముఖ్యంగా కాలోజి నారాయణరావు విమర్శించిన వారిలో ఉన్నారు. కాళోజి నారాయణరావు తెలుగు భాష పై యాస పై ఎనలేని ప్రేమ ఉందని తెలియజేశారు . ఉపాధ్యాయులు ఏం. సమ్మిరెడ్డి మాట్లాడుతూ కాలోజి నారాయణరావు తెలంగాణ భాష యాస పై ఎంతో మక్కువ ఉండేదని అలాగే వీరు తెలంగాణ తొలి ఉద్యమంలో మలి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పనిచేశారని, కాలేజీ తెలంగాణ భాష పై ఎన్నో రచనలు చేశారని తెలియజేశారు. ఉపాధ్యాయులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాళోజి తెలంగాణను మోసం చేసినటువంటి ఆంధ్ర వాళ్లను ఉద్యోగ పరంగాను నీళ్లు, నిధులు, విధుల పరంగాను మోసం చేశారని వారిని ఎదిరించడానికి కాళోజి గారు ఎంతో కృషి చేశారని తెలియజేస్తూ. దోపిడీ చేసే ప్రాంతే తరులను దూరం దాకా తన్నితరము ధామ్. ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణం తోనే పాతర వేస్తాం, పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని కాలేజీ తన రచనల్లో తన ఉపన్యాసాలలో తెలియజేసే వార నీ విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు. కే. శంకర్, కే. సత్యం , ఎం. సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, డి. ఉమా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని ఊరేగింపులు.



మొగల్తూరు,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మొగల్తూరు హైస్కూల్ వీధి గాడి నుయ్యి వద్ద వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయకుడు నిలబెట్టిన వినాయక విగ్రహలను మూడవ రోజు సోమవారం వాయిద్యాలు, బాణా సంచా కాలుస్తూ యువకుల నృత్యాల తో విచిత్ర వేషధారణలతో స్వామివా రిని భారీ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కడిమి శ్రీనివాసు, కడిమి. రంగా, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, తోట సుబ్బు, కొప్పి నీడి అర్జున్, ఆదిమూలం సతీష్, తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం పాత రెడ్డిపాలెం గ్రామంలో.. సోమవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ 250 మంది వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వరద తగ్గుముఖం పట్టిన వెంటనే నష్టం అంచనా వేయించి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ వాల్ కోసం గుంత తీశారు వదిలేశారు.

### ఇబ్బంది పడుతున్న వాహనదారు, పాదాచారులు



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీపంలో కూరగాయల మార్కెట్ కు వెళ్లే దారిలో మునిసిపాలిటీ మిషన్ భగీరథ పనుల నిమిత్తం గేట్ వాల్ మార్చడానికి గుంత తీశారు. కానీ మళ్లీ వాళ్ల సెట్ చేయలేదు తీసిన గుంత పూర్చకపోవడంతో రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు మొత్తం రోడ్డుపైన చేరి వాహనదారులు పాదాచారులు వెళ్లడానికి వీలు లేకుండా తయారయింది. ఇప్పటికైనా మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ స్పందించి రాయల ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలని కోరుకుంటున్నారు.



## రేపటి భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..!!

### భారతీయ జనతా పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ "వడ్ల నందు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా. రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు మండల అధ్యక్షులకు జిల్లా సభ్యత్వం ఇన్చార్జిలుమండల సభ్యత్వం ఇంచార్జ్ లకు నమస్కారాలు తెలియజేస్తూ రేపు 10 వ తేదీ మంగళవారంనాడు జిల్లా కేంద్రం వికారాబాద్ లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభోత్సవం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రఘునందన్ రావు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొంటారు, కావున రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల సభ్యత్వ ప్రముఖులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుచున్నాము ఈ కార్యక్రమం వికారాబాద్ ఎన్టీఆర్.చౌరస్తా లో నిర్వహించబడుతుంది సమయం ఉదయం 10 గంటలకు కావున అందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన పొన్నూరు మున్సిపల్ కమిషనర్.



పొన్నూరు సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రధానంగా శానిటేషన్, త్రాగునీరు పై దృష్టి సారించాలని కమిషనర్ రమేష్ బాబుకు కలెక్టర్ నాగలక్ష్మి సూచించారు. పొన్నూరు పట్టణం లోని పలు విషయాలపై చర్చించినట్లు సమాచారం.

## 14వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు.



పొన్నూరుసెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా కొండూరు పట్టణంలోని నిడుబ్రోలు 14వ వార్డు లో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పర్యటించారు. వార్డులో కచ్చా డ్రైన్లు పూడికతీతను పరిశీలించారు. వార్డులో శానిటేషన్ కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికపై చేయాలని వార్డు శానిటరీ సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వెళ్లి హెల్త్ సర్వే చేయాలని ఆరోగ్య సిబ్బంది ఆదేశించారు. వార్డులో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది పనిచేయాలని ఆయన ఆదేశించారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుదీర్ మున్సిపల్ సిబ్బంది కమిషనర్ వెంట ఉన్నారు.

## కె.మన్నయ్య పేటలో చొక్కాకుల బంధ ఆక్రమణ తొలగింపు

### రైతులు గ్రామస్తులు సందడే సందడి



సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఆమదాలవలస మున్సిపాలిటీ చింతాడ రెవిన్యూ ఆరో వార్డు పరిధిలో సప్త పురాలు కె. మన్నయ్య పేట లో ఐదు ఎకరాల అరవై సెంట్లు ప్రభుత్వ స్థలం లో చొక్కా కుల బంధ ఆక్రమణలను రెవిన్యూ మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా టి పి వో తెలియ జేస్తూ ఉన్నతాధికారులుకు రైతులు చాలా సార్లు ఫిర్యాదులు పలు పేపర్లో కథనాలు మేరకు అందించారని . ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులువారి ఆదేశాలు మేరకు ఆక్రమణ లను తొలగించడం జరిగిందని చెప్పారు. ఆయకట్టు రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అందులో భాగంగా కబ్జా దారులు గ్రామంలో ఎప్పుడైనా ఆరుబయట పంట పొలాల్లో వివిధ రకాలగా కక్ష సాధింపు చేసినట్లు అయితే అధికారులే కఠిన చర్యలు చేపట్టాలని తెలియ జేస్తూ గ్రామం లో వున్ననటి వంటి రైతులుతో పాటు గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## పంట పొలాలుపరిశీలన వ్యవసాయ అధికారి మెట్ట మోహన్ రావు



ఆమదాలవలస సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ :మండలం లోవ్యవసాయాధికారిఈ రోజు మెట్ట మోహనరావు, కొర్లకోట, చీమలవలస, తొగారం, కలివరం మరియు దూసి గ్రామాల్లో పర్యటించారు. పర్యటన లో భాగంగా వరదల వలన నీటి ముంపునకు గురి అయిన పొలను పరిశీలించి రైతులకు సూచించారు .అలాగే పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణమే బయటకు పంపించే ఏర్పాట్లు చేయమని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి వారు మరియు లు పాల్గొన్నారు.

## తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి నియమితులను శుభసందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి భీమ్ భరత్ వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అయినా మాట్లాడుతూ మరియు వీరితో పాటు పాల్గొన్న చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట రెడ్డి , చేవెళ్ళ రాములు , వెంకట్ రెడ్డి , మొయినాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు నిరంజన్ , చేవెళ్ళ ప్రభాకర్ గారు మరియు చేవెళ్ళ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా కలసిన సీఐ,ఎస్ఐలు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని రూరల్ సిఐ చౌహాన్, ఎస్సై రాజు, వీరులపాడు ఎస్సై అనిల్ , చందర్లపాడు ఎస్సై దుర్గా మల్లేశ్వర రావు సోమవారం నాడు కాకాని నగర్ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్వో, సీఐ, ఎస్ఐ.





ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ని నందిగామ పట్టణ సిఐ నాయుడు, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై శాతకర్ణి సోమవారం నాడు కాకాని నగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## వినాయక నిమజ్జనానికి పోలీస్ రెవెన్యూ అధికారులకు ముందస్తు సమాచారం తెలపాలి

### ఎంపిపి గోము వెంకటలక్ష్మి



రాజవొమ్మంగి,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సవ మండపాల నిర్వహణలో భాగంగా కమిటీ సభ్యులు వినాయక ఉత్సవాలు అనంతరం స్వామి నిమజ్జనానికి పోలీసు,రెవెన్యూ అధికారులకు ముందస్తు సమాచారం తప్పక తెలియజేయాలని సోమవారం ఎంపిపి గోము వెంకటలక్ష్మి తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలో అధిక వర్షాలు,వరుస తుపాన్లతో చుట్టూ ఉన్న వాగులు వంకలు కాలువలు ఉధృతంగా ఉప్పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తోన్నాయని నిమజ్జన సమయంలో అభంశుభం తెలియని పిల్లలను తీసుకువెళ్ళడం సరికాదని తెలియజేస్తూ చెరువులు వాగులు కాలువలు వద్దకు యువకులు చేపలు వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు అలాగే వర్షాలు తగ్గు ముఖం పట్టిన తర్వాత మండలంలోని పంట,ఆస్తి నష్టం సంభవించిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు

## కాళోజీ మాటలను అమలు చేయడానికి పోరాడవలసిన బాధ్యత ప్రజలదే..!

?ప్రాంతియేతరుడు

దోపిడీ చేస్తే ప్రాంతం దాకా తర్మిదం..ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతరేద్దాం

?పీడనకు గురైన సోయిలేని మనం కాళోజీ స్ఫూర్తితో అణచివేతను ప్రశ్నించాలి

-వడ్డేపల్లి మల్లేశం



కరీంనగర్,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : పీడన దోపిడీ వంచన భారతదేశంలో సర్వత్ర కనపడుతున్న కొనసాగుతున్న అరాచక కృత్యాలు.ఇటీవల మణిపూర్లో ఒక వర్గంపై ప్రత్యేకంగా జరిగిన దాడులు, వాటికి పరాకాష్టగా నగ్నంగా ఊరేగించిన అరాచక దృశ్యాలు, నెలల తరబడి బయటికి రాకుండా ఉంచినటువంటి దుర్మార్గ పాలన, ఆ పాలనకు వ%శీ%త పాడుతూ మౌనంగా ఉండి పోయిన కేంద్ర ప్రభుత్వం , అవిశ్వాసం ప్రకటిస్తే గాని మాటరాని ప్రధానమంత్రి ఇవన్నీ దేనికి సంకేతాలు? ఒక్కసారి ఆలోచించుకోవాలి దేశ ప్రజలు. సుమారు 17 లక్షల కోట్ల రూపాయల రుణ ఎగవేతదారులకు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేటు పరం చేస్తూ ప్రజల ఆస్తులను కొల్లగొడుతూ భవిష్యత్తు భారతానికి రక్షణ లేకుండా చేస్తున్నటువంటి పాలన పరోక్షంగా దోపిడీ పీడన వంచన కాక మరేమవుతుంది ? ప్రభుత్వ పెద్దలతో పాటు కార్పొరేట్ శక్తులు, పెట్టుబడి భూస్వాములు, గుండాలు, నేరస్తులు, భూ కబ్జాదారులు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర పోషిస్తూ ఉంటే కాళోజీ మాటలను అమలు చేయాలంటే ఎక్కడ ప్రారంభించాలో ఎక్కడ ముగింపు చేయాలో ఎవరిని బోనులో నిలబెట్టాలో ప్రజా కోర్టులో శిక్షించాలో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఆందోళనలో ఉన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చట్టసభలకు ఏనాడు రానటువంటి నాయకుడు కొన్ని మాసాల పాటు జైలు శిక్ష అనుభవించి నేరారో పణతో నేరస్తుడి గా ముద్ర పడినటువంటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర పాలకుడుగా కొనసాగుతూ ఉంటే రాష్ట్రంలోని ప్రతిపక్షాలను ప్రజా సంఘాలను ఉద్యోగ సంఘాలను ప్రతిఘటించినటువంటి అన్ని వర్గాలను కూడా ఎక్కడికక్కడ అణచివేస్తున్న విధానం చూస్తే ఇది దోపిడీ వంచన కాదా? హక్కులను కాలరాస్తూ రాజ్యాంగానికి తీరని ద్రోహం తలపెడుతున్న పాలక పక్షాలను ఎక్కడి దాకా తరుముదాం? ఎక్కడ పాతర వేద్దాం? ఎవరు ముందుకు వచ్చి ఈ శిక్షను అమలు చేయాలి ? ఒక నేరస్థుడు రాష్ట్ర పాలకులుగా కొనసాగడానికి అనర్హుడే అయినప్పటికీ అనుమతించినటువంటి చట్టం, ఓట్లు వేసి గెలిపించినటువంటి ప్రజలు అతని అరాచకాలకు తిరిగి రీ కాల్ చేసే పరిస్థితి లేకపోవడం వలన దుర్మార్గ పాలన అనుభవిస్తున్నారు . నేరస్తుడు ఎవరైనా శిక్ష పడాల్సిందే నేరస్తులకు చట్టసభలు ఆలవాల%శీ% కావడం ఆందోళనకరం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉమ్మడి పరిపాలన సందర్భంగా పాలకుల యొక్క వివక్షత నేపథ్యంలో కాళోజీ మాట్లాడిన ఈ మాటలు కేవలం ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే పరిమితం చేస్తే కాళోజీ కేవలం రెండు రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైన వాడవుతాడు . తన మాటల్లో ఎక్కడా కూడా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అనే ప్రస్తావన లేదు. అది రాష్ట్రాల సరిహద్దులకు దేశ సరిహద్దులకు కూడా ఆ మాటలను వర్తింప చేసుకోవచ్చు పాలకుల యొక్క తీరును బట్టి .దోపిడి, అణచివేత ,పీడన, నిరంకుశత్వం వైపు వ్యక్తులు సమూహాలు నేరగాళ్లు కార్పొరేట్ సంస్థలు పెట్టుబడిదారులు చివరికి పాలకులు ఎవరైనా పాల్పడితే వారందరికీ కూడా ఈ శిక్షను అమలు చేయవలసిందే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన సందర్భంగా ప్రజల మధ్యన ఎలాంటి తారతమ్యాలు భేదాభిప్రాయాలు లేవు . రాష్ట్రానికి తెలంగాణ ప్రాంతానికి ఒకవేళ ద్రోహం జరిగినది అంటే దురాలోచనతో ఉన్న నాటి ఉమ్మడి రాష్ట్ర పాలకులు ఒక కారణమైతే, అందుకు సమ్మతించి తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టినటువంటి తెలంగాణ ప్రజా ప్రతినిధులు కూడా నేరస్తులే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులను రాష్ట్రము నుండి తరిమి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామని కలలు కంటూ కాళోజి మాటలు నిజం చేసినామని సంబరపడుతున్న పాలకవర్గం తెలంగాణ రాష్ట్ర సమితి లేదా భారత రాష్ట్ర సమితి గత తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో చెప్పవలసిన అవసరం ఉన్నది. ప్రాంతానికి చెందిన వాడే పాలకులు గా కొనసాగుతూ ఉద్యమంలో పని చేసిన వారు ప్రస్తుతం పార్టీలో కానీ మంత్రివర్గంలో కానీ లేకుండా ఎక్కడి వాళ్ళను అక్కడ తరిమివేసి ప్రశ్నించేవారు లేకుండా చేసుకొని తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసినటువంటి ఆనాటి కొన్ని రాజకీయ పార్టీల నాయకులను బారాసాలో కలుపుకొని తెలంగాణ రాష్ట్ర పాలన కొనసాగిస్తుంటే బారాసా ఉద్యమ పార్టీ ఎలా అవుతుంది? %దీతీం% పరిపాలన ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ఉన్నప్పుడు పరిపాలకులకు వేయవలసిన శిక్ష కాళోజీ ప్రకారంగా ఏమిటో ప్రజలు ఆలోచించుకోవాలి ?

### -రాష్ట్ర సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులకు మాత్రమే అప్పజెపుతున్న పాలనకు అనేక ఉదాహరణలు మనకు కనిపిస్తున్నాయి.

ఇచ్చిన హామీలు వాగ్దానాలు నెరవేర్చబడలేదు ప్రధానంగా రాష్ట్ర పాలనను దళితులకు అప్పగిస్తానని చేసిన హామీ మరిచి వంచనకు గురి చేసిన విషయం మనందరికీ తెలిసిందే . భూస్వాములు పెట్టుబడిదారులు వ్యవసాయం చేయకుండానే గు ట్టలు అడవులు ఇండ్ల స్థలాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పేరున కోట్ల రూపాయలు కుమ్మరిస్తుంటే ఇది పేద ప్రజలను దోపిడీ చేసినట్లు కాదా? అనుత్పాదక రంగాలపైన కోటాను కోట్ల రూపాయలు వె చ్చించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచక ,పేదరికాన్ని నిర్మూలించక, కాయిలా పడిన పరిశ్రమలను తెరిపించక , ఒక్క కొత్త పరిశ్రమ కూడా ప్రభుత్వ రంగంలో ప్రారంభించక కేంద్ర ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించడంలో అర్థం ఉందా ? ఇది అమాయక ప్రజలను మరింత వంచనకు గు రి చేయడం కాదా ?

### - ఉద్యమ సమయంలో గుట్టలు, ప్రకృతి విధ్వంసాన్ని ఉమ్మడి రాష్ట్రంలో విమర్శించిన బారాస స్వరాష్ట్రంలో పాలకులు మంత్రులే గుట్టల విధ్వంసానికి పూనుకుంటూ ఉంటే ఇది దోపిడీ కాదా?

పరిమితం చేయవలసిన మద్యపానాన్ని క్లబ్బులు పబ్బులు దాబా లను చట్టబద్ధం చేసి రాత్రి వరకు కొనసాగించేలా అనుమతించి బయటికి రాగానే డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో శిక్షిస్తున్నటువంటి ద్వంద్వ విధానం ప్రజలను అవమానించడం కాదా ? 0.5 శాతం ఉన్నటువంటి సామాజిక వర్గం చేతిలో పాలన కొనసాగుతుంటే, ఐదు శాతం ఉన్నటువంటి అగ్రవర్ణం తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ చట్టసభల్లో ఊరేగుతూ ఉంటే, అన్ని రాజకీయ పార్టీల నాయకత్వం ఆధిపత్య కులాల చేతిలో ఉంటే ,60 శాతం ఉన్న బీసీ వర్గాలు మౌనంగా ఉండేలాగా బానిసలుగా తయారుచేసిన ప్రభుత్వ విధానం దోపిడీ కాకుండా మరి ఏమవుతుంది? బి ఆర్ స్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజానీకానికి చేస్తున్నటువంటి ద్రోహానికి అణచివేత పీడన వంచనకు ఐక్యత లేని ప్రజానీకం ఆకర్షణ పథకాలకు బానిసలుగా మారుతూ ఉంటే , కులాల పేరుతో సమీకరించి చట్టాన్ని పాలకులు ఉల్లంఘిస్తుంటే, బీసీ వర్గాలు ఇప్పటికీ ఆయా రాజకీయ పార్టీలలో తలవంచి బానిసలు గా జెండాలు మోస్తూ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెడుతూ ఉంటే ప్రభుత్వం దోపిడీపీడిన చేయకుండా మరేం చేస్తుంది ? కాలోజీ మాటలను నిజం చేయాలంటే ప్రాంతం వాళ్లే దోపిడీ చేస్తే ప్రాణాలతో పాతరేద్దాం అన్న మాటలకు పాలకులకు వేయాల్సిన శిక్షను ఖరారు చేయవలసింది ప్రజలే . ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే జాగ రూకు లైన ప్రజావళి అవసరమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ హెచ్చరిస్తే , ప్రజలు నిస్తేజంగా బానిసలుగా యాచకులుగా బతుకుతూ ఉంటే , మేధావులు మౌనంగా పాలకవర్గాల కొమ్ముకాస్తూ ఉంటే, విద్యావంతులు తమకేమీ పట్టనట్లు స్వార్థానికి ఒడిగడుతూ ఉంటే స్వరాష్ట్రంలో కూడా మనం పీడనకు గురవుతున్నాం భవిష్యత్తులో కూడా గురి కావలసినదే. రాష్ట్ర ఏర్పాటు అనేది ఒక బూటకం అది అధికారం కోసం ఆరాటపడినటువంటి నాటకం అని గ్రహించినప్పుడు మాత్రమే మన సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో దళితులు ఆదివాసీలు బహుజనులు ఆనాటి ఉద్యమ నాయకత్వాన్ని తెలంగాణలో మా వాటా ఏమిటి? అని అడిగినప్పుడు తెలంగాణ వచ్చిన తర్వాత చర్చించుకుందాం అని దాటవేసి ప్రజా సంఘాలను దారి మళ్లించి అందరి సహకారాన్ని తీసుకొని బారాస నాయకత్వంలో పాలన తెచ్చుకుంటే ఉమ్మడి రాష్ట్రంలో కంటే స్వరాష్ట్రంలో అణచివేత నిర్బంధం సాచివేత వైఖరి విద్యారంగం ఇతర ఇతర రంగాల ప్రైవేటీకరణతో రాష్ట్రం వెనుకబడి పోతుంటే ఇదంతా దోపిడీ కాదా? శిక్ష ఎవరికి వేద్దాం ? ఏ శిక్ష వేద్దాం ? తెలంగాణ అనే పదాన్ని వాడడానికి ఇష్టపడని వాళ్ళు, తెలంగాణ ఉద్యమంపై దాడులు చేసిన వాళ్లు నేడు రాష్ట్ర పాలన కొనసాగిస్తున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం దోపిడి ఇంకేమైనా ఉంటుందా ? అందుకే సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడం ద్వారా నేరం ఎక్కడున్నా శిక్ష పడాల్సిందే అనే రాజ్యాంగబద్ధ సూక్తి ప్రకారంగా మన హక్కులను కాపాడుకునే విషయంలో రాజీ లేకుండా పోరాడాలి. మన పోరాటంలో న్యాయబద్ధమైన డిమాండ్లు, నేరస్తులకు శిక్షలు , ఆకాంక్షల అమలు కోసం ఒత్తిడి చేయడానికి ప్రొఫెసర్ జయశంకర్ 2011లోనే హెచ్చరించినట్లుగా మరోసారి తెలంగాణ ఆత్మగౌరవ పోరాటాన్ని ఉద్యమాన్ని ప్రారంభించడమే మన ముందున్న కర్తవ్యం .ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కు భిన్నంగా పాలన చేస్తేనే అర్థం వుంటుంది.

## ఎల్లమ్మ చెరువుకు గండి..మత్స్యకారులకు తీవ్ర నష్టం

### నష్టపరిహారం ఇప్పించాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేత



రామడుగు,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రెక్కడితే గానీ డొక్కాడని స్థితిలో ఉండి, వేటకి వెళితే గాని పూట గడవక,చెరువునే నమ్ముకుని చెరువులో ఉండే చేపలను అమ్ముకొని జీవనాన్ని కొనసాగించే మత్స్యకార కుటుంబాలకు చెరువులే జీవనాధారం.అలాంటి చెరువులకు గండిపడి నీరు,చేపలు బయటికి పోవడంతో మత్స్యకారుల కుటుంబాలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని మత్స్య పరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజు పేర్కొన్నారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామడుగు మండలం షానగర్ గ్రామంలోని ఎల్లమ్మ చెరువు కట్టకు గండి పడి తెగడంతో అందులోని చేపలన్ని కొట్టుకుపోయి సుమారు పది లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ద్వారా అట్టి నష్టపరిహారం అందించాలని రామడుగు తహసిల్దార్ వెంకటలక్ష్మికి సోమవారం రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాతల కాలం నుండి చేపలు పట్టుకుని జీవిస్తున్నామని మొన్నటి వర్షాలకు ఎల్లమ్మ చెరువు కట్ట తెగడంతో తాము రెండేళ్లుగా కొని పోసి పెంచుకున్న చేపలన్నీ వరదకు కొట్టుకుపోయాయని దింతో తమకు పది లక్షల రూపాయల పైనే నష్టం వాటిల్లిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేణి రాజు, ఉపాధ్యక్షులు నీలం రవి, మామిడి నర్సయ్య, గుర్రం లక్ష్మిపతి, బసరవేని రాజయ్య తదితరులు ఉన్నారు.

## నిమజ్జనానికి ఘనంగా తరలిన గణనాథుడు





నార్పల సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మండల కేంద్రంలోని లక్ష్మీ నగర్, కొత్త బస్టాండ్, భారత్ గ్యాస్ కార్యాలయం సమీపంలో కొలువై ఉన్న గణనాథుడు సోమవారం భక్తుల సమక్షంలో నిమజ్జనానికి తరలి వెళ్లాడు. భక్తజనుల చేత విశేష పూజలు అందుకున్న గణనాథుడు యువత కేరింతల మధ్య, కుర్ర కారు రంగేళి హుషారు మధ్య భక్తజనులకు గణనాథుడు వీడ్కోలు పలికాడు. ఈ కార్యక్రమంలో భారీగా ప్రజలు పాల్గొన్నారు, బాణాసంచా కాల్చుతూ, యువత రంగేళి ఆడుతూ గణనాథునికి నిమజ్జనానికి తరలించారు.

## రాజవొమ్మంగి మండలంలో
# కుండపోతగా కురుస్తున్న వర్షం

-భారీ వర్షాలకు వాగులు వంకలు ఉదృతప్రవాహం

-ఉదృతంగా ప్రవహిస్తోన్న వాగులు కాలువలు దాటొద్దు

-భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండండి మండల తెదేపా పార్టీ కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు






రాజవొమ్మంగి,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం పరిధిలో శనివారం రాత్రి నుంచి కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు వాగులు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి ఈ నేపథ్యంలో వాగులు కాలువలు వద్ద రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు,ఎస్ఐ వెంకయ్య సిబ్బంది పోలీస్ పికెట్లు,దమ్ములకు కౌంటరీ స్టిక్కర్లు ఏర్పాటు చేశారు మండలంలోని పలు వాగులు కాలువలను తహశీల్దార్ కె సత్యనారాయణ సిఐ ఎన్ సన్యాసినాయుడు పర్యవేక్షించారు ఉదృతంగా ప్రవహిస్తోన్న వాగులు కాలువలు వద్ద ఎవరూ వెళ్ళకుండా పోలీసు రెవెన్యూ సిబ్బంది పహారా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పెద్దిరాజు మాట్లాడుతూ ఎడతెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తమ గ్రామాల్లో ఉన్న వాగులు కాలువలు ఉదృతంగా ప్రవహిస్తోన్న నేపథ్యంలో వాగులు మీద కాలి నడకను వెళ్ళటం గాని,వాహనాల పై వెళ్లటం గాని, కాలువలు వెంబడి చేపలు పెట్టటం గాని చేయవద్దని తెలియజేశారు మండల ప్రజలందరూ భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సురక్షతమైన ప్రాంతాల్లో నివాసం ఉండాలని పేర్కొన్నారు రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు వర్షాలు కారణంగా మండల పరిధిలో ఎక్కడైనా రహదారులపై అడ్డంగా చెట్లు పడిన,వాగులు చెరువుల గండ్లు తెగిపడిన, భారీ వర్షాలకు ఏదైనా ఆపద సంభవిస్తే మండలంలోని రాజవొమ్మంగి జడ్డంగి పోలీస్ కార్యాలయం సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి మధు శేఖర్,మరిచర్ల శ్రీనివాస్,చెక్కా లోవరాజు,మరిచెట్ల అప్పారావు,తదితరులు ఉన్నారు

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి...

## సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్...



రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు .సోమవారం అదనపు కలెక్టర్లు జే. అరుణ శ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన, ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : వినాయక చవితి ఉత్సవాలు అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని బీసీ కాలనీలోని జై గణేష్ వినాయక మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ వాసి సుజాత తిరుపతి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ నాయకులు పోసిరి గారి విష్ణు మాజీ ఎంపీటీసీ తిరుమలేష్ హనుమంతు నాయక్ తెలుగు రవికాంత్ ప్రారంభించారు. ప్రత్యేకంగా జై గణేష్ మండపానికి గజ మాలను రాష్ట్ర కలుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ బహుకరించగా కాంగ్రెస్ నాయకులు వినాయకునికి గజ మాలను సమర్పించారు.



అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం మండలం వరద పీడిత గ్రామ పంచాయితి లకు చక్కుల పంపిణీ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం వరద పీడిత గ్రామపంచాయతీ లకు చెక్కులు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతులు మీదుగా పంపిణీ చేశారు జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు వరద పీడిత గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనుల నిమిత్తం తన సొంత బ్బులు రాష్ట్రవ్యాపితంగా 4 కోట్లు, 400 పంచాయతీ లకు విరాళం గా ఇచ్చినారు. అందులో భాగంగా చింతలపూడి నియోజకవర్గం లోని జంగారెడ్డిగూడెం మండలం కు సంబందించిన 10 గ్రామ పంచాయతీ లకు లక్ష చొప్పున ఆయా పంచాయతీలకు చెక్కులు అందజేయటం జరిగింది ప్రత్యేక ఆహ్వానితులు మాజీ డిసిసిబి చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ ఈ సంకల్పం ద్వారా కు గ్రామాలు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎన్డీఏ నాయకులు స్థానిక సర్పంచులు, తగు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు, దీని ద్వారా మెట్ట ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎన్డీఏ కూటమి ద్వారా అభివృద్ధి పదములు నడుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కోటమి నాయకులు ఉన్నత అధికారులు పాల్గొన్నారు,



## బండోజు సాయికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని సంధ్య అనే అమ్మాయికి స్పోర్ట్స్ ట్రాక్ షూట్ అందజేత.....



రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బండోజు సాయికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ,రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చేతుల మీదుగా సుర సంధ్య అనే అమ్మాయికి స్పోర్ట్స్ ట్రాక్ షూట్ అప్పర్ లోయర్ , షూస్ అందించి చేయూతనందించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న సంధ్య తనకు రన్నింగ్ చేయడానికి ప్రోత్సాహంకారంగా బండోజు సాయికుమార్ సహకారం అందించారు.. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పెద్దల్లి ప్రకాష్, గట్ల రమేష్, బాలరాజు, దేవి లక్ష్మీనరసయ్య, మౌనిక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కి గుర్తింపు పత్రం అందజేసిన యాజమాన్యం.....

-కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘం తో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలి....

-కొత్తగూడెం ఎమ్మెల్యే, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు....




రామగుండం సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఏఐటియుసి కి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘం తో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.వి.రావు, ఎల్ ప్రకాశ్, కే.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం తో పాటు పదకొండు ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్సు తో పాటు బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

# శ్రీవాణి హై స్కూల్ లో ఘనంగా తెలంగాణ మాతృ భాషా దినోత్సవం





ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : తెలంగాణ మాతృభాషా దినోత్సవాన్ని ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాష్ట్ర సాధకుడు పద్మ విభూషణ్, అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యాస భాష పై కాలోజీ నారాయణరావు చేసిన కృషిని ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ కొనియాడారు. 2014 తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆయన పుట్టినరోజును తెలంగాణ మాతృభాషా దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఆయన గుర్తుగా ప్రతి సంవత్సరం తెలంగాణ మాతృభాషా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రిన్సిపల్ విశ్వేశ్వర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాధర్ లత రాఘవేందర్ అభిలాష్ వెంకటేష్ గంగాధర్ సునీత స్వర్ణ స్వాతి పరమేష్ రాజశేఖర్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం చేపట్టారు



నార్పల,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : మండలం సిద్దిరాచర్ల గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ నందు వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అదే విధంగా అన్నదాన కార్యక్రమం చేపట్టినటువంటి గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి వినాయకుని ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తూ ఘనంగా రంగ రంగ వైభవంగా వేడుకలను సకల సంతోషాలతో జరుపుకుంటున్నటువంటి ఎస్సీ కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు మీనుగ రామాంజనేయులు గణేశ జై బోలో కమిటీ సాకే మహేష్ ఎం ధన ఆంజనేయులు బండారు కుళ్లాయప్ప ఎం దేవానంద ఎం శివానంద సాకే మణికంఠ ఏం కార్తీక్ భూలోక ఇతరుల పాల్గొన్నారు

# గ్రామ పంచాయితీలకు లక్ష రూపాయల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

వెలేరుపాడు సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం నియోజక వర్గం రోడ్ల అభివృద్ధి... వేలేరుపాడుబీ జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వరద బాధితులకు సహాయం క్రింద 4 కోట్ల రూపాయలు ప్రకటించారు. అందులో వేలేరుపాడు మండలానికి చెందిన కోయిదా, కటుకురు, నార్లవారం,తిరుమలపురం, తా టుకూరు గొమ్ము, రేపకగొమ్ము, రుద్రంకోట పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున ఏడు లక్షల రూపాయల చెక్కులను కొయ్యలగూడెంలోని వేంకటేశ్వర ఫంక్షన్ హాలులో స్థానిక అధికారులు,మండల జనసేన నాయకులకు అందజేయడం జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రానికి కోటి రూపాయలు,మరియు ఏపీ రాష్ట్రానికి కోటి వరద సహాయం క్రింద సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేయడం జరిగింది. అవి కాకుండా ఆంధ్రప్రదేశ్ లో 400 పంచాయితీలకు లక్షా చొప్పున 4 కోట్లు ప్రకటించడం జరిగింది. ఇది ఒక్కటి చాలదా ఆయనది ఎంత గొప్ప మనస్సు అని. ఎక్కడైనా ఎవ్వరికైనా ఆపద వచ్చింది అని అంటే ముందు ఉండే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని,పార్టీ అధికారంలో లేకపోయినా రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటే వారికి కూడా లక్షల రూపాయలు అందజేశారు. అదేవిదంగా పోలవరం నియోజక వర్గ అభివృద్ధికి ఇప్పటికే 20 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది. రాబోయే రోజుల్లో 100 కోట్లు రూపాయలు తీసుకొచ్చి నియోజక వర్గనీ అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి కానీ గెలిచిన తరువాత అభివృద్ధి చేయాలి అని పార్టీలకు అతీతంగా పని చేస్తాము అని అన్నారు. పోలవరం నియోజక వర్గ టిపిడి కన్వీనర్ బోరగాం శ్రీనివాస్ మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్ ఇద్దరు రెండు కళ్ళు అని వారి ఇద్దరి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ, జనసేన ప్రధాన కార్యదర్సులు కొవ్వల క్రాంతి కుమార్, మెచినేని సంజయ్,పంచాయితి సెక్రటరీలు దావిద్,రవి,డియల్ పీవో,తహసిల్దార్ చెల్లన్న దొర పాల్గొన్నారు.

# మేరు నగదిరుడికి ఘన నివాళి



రామడుగుసెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : యువత సంక్షేమం కోసం,తెలంగాణ ఏర్పాటు కోసం తన ఆస్తులను రాశులుగా పోసి ఉద్యమాన్ని ఉద్రుతలు ఊగించిన దిశాలి జీట్టా బాలకృష్ణ రెడ్డి. కళారూపాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీసుకువెళ్లిన మేరు నగధీరుడుస్వామి వివేకానంద ఆశయ స్ఫూర్తితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు అన్ని యువజన సంఘాలను ఏకం చేసి యువత సంక్షేమం కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినటువంటి యుగపురుషుడు జీట్టా బాలకృష్ణ రెడ్డి. వారి అకాల మరణం పట్ల చింతిస్తూ వారు యువత సంక్షేమం కొరకు మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు వారు చేసినటువంటి సేవలను కొనియాడుతూ సోమవారం రోజున యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల విష్ణు నేతృత్వంలో వారికి గోపాల్ రావు పేట గ్రామంలోని జాతీయ జెండా చౌరస్తా వద్ద కొవ్వొత్తుల నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమలో యువజన సంఘాల ప్రతినిధులు, యువకులు, మాజి ప్రజా ప్రతినిధులు జీట్టా అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తును సీఎం పరిపాలనా దక్షతతో అధిగమించారు

-కష్టకాలంలో ప్రజలకు అండగా, నిలబడి, సహాయ కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయూత బలాన్నిస్తుంది

-ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య






ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,సెప్టెంబర్ 09 జనం రిపోర్టర్ : అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ గత వైసీపీ ప్రభుత్వం నుంచి వచ్చిందని ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు పనిచేసిన తీరు అద్భుతంగా ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాటలను నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గుర్తు చేశారు. ప్రకృతి విపత్తును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా దక్షతతో అధిగమించారన్నారు. వరద వివిధ పంచాయతీలకు లక్ష చొప్పున విరాళం అందజేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై పెద్ద ఎత్తున ప్రశంసల వర్షం కురిపించారు. సోమవారం సాయంత్రం నందిగామ పట్టణం కమ్మ కళ్యాణ మండపంలో కూటమి నేతల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, ఏపీ ప్రస్తుతమున్న విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మరీ శ్రమించారన్నారు. ప్రజలను కష్టం నుంచి గట్టెక్కించేందుకు నిర్విరామంగా పని చేశారన్నారు. హుద్ హుద్ తుఫాన్ ను ఎదుర్కొన్న తీరును గుర్తు చేశారు. అదే విధంగా పవన్ కళ్యాణ్ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. కోటి చొప్పున ప్రకటించడం, అదేవిధంగా వరద ప్రభావంతో దెబ్బతిన్న ఏపీలోని 400 పంచాయతీలకు ఒక్కోదానికి రూ. లక్ష చొప్పున రూ.4కోట్ల సొంత నిధులను విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. నందిగామ నియోజకవర్గంలో వరద పీడిత పంచాయతీలకు మంజూరైన చెక్కులను కూటమినేతలతో కలిసి పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అకాల వర్షాలు వరదల కారణంగా దెబ్బతిన్న పంటలకు, ఇళ్లకు నష్టపరిహారం నమోదు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారని అన్ని విధాల అందరిని ఆదుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసమే నా జీవితం అంకితం

అమరావతి: 'ప్రజల కోసమే నా జీవితం మొత్తం పని చేస్తా' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలో వరదలపై యుద్ధం చివరి దశకు వచ్చిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ యుద్ధం రేపటితో ముగిస్తే.. ఇక ఏపీ పునర్నిర్మాణంపై దృష్టి పెడతామని అన్నారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఈరోజు(సోమవారం) ముఖ్యమంత్రి పర్యటించారు. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. వరద బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి బాధలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... సింగ్‌నగర్‌లో వరద వచ్చిన తొలి రోజు తాను పర్యటించినప్పటికీ, ఇప్పటి పరిస్థితుల్లో చాలా పురోగతి ఉందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

పౌర విమానయాన రంగం అభివృద్ధిపై మంత్రి రామ్మోహన్ కీలక నిర్ణయాలు

ప్రజలంతా నా వెంట నిలిచారు

"గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో నన్ను వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఆ రోజు ప్రజలంతా నా వెంట నిలిచారు. నా పట్ల అంత ఆదరణ చూపిన ప్రజల కోసం నా జీవితం అంకితం చేసి పనిచేస్తా. నన్ను ఏ పేరుతో పిలిచినా పలుకుతూ, వారి మధ్యే ఉండి పని చేస్తా. ఈరోజు ప్రజలకు కష్టం వస్తే నేనూ వారి మధ్యలోనే ఉన్నాను. ఆ రోజూ బస్సులోనే ఉన్నాను, ఈ రోజూ బస్సులోనే ఉన్నాను. ప్రజల ముఖాల్లో నవ్వు చూద్దామనుకుంటుంటే, ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కో ఇంట్లో ఒక్కో విషాద ఘటన ఉంది. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయిస్తున్నాం. ఈ యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచుతాం. ప్రజలు నిలదొక్కుకునేందుకు మా ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తోంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

భారీ వర్షాలు.. బొర్రా గుహలు మూసివేత

ప్రకాశం బ్యారేజీపై కుట్ర పన్నారు...

మొదటి రోజు ప్రజలు చాలా బాధగా ఉండటం చూశానని అన్నారు. 9వ రోజు తమ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న పూర్తి నమ్మకం చూశానని తెలిపారు. బుడమేరుపై జగన్ ప్రభుత్వం చేసిన పాపాల వల్ల 2.75లక్షల మంది తీవ్ర బాధలు పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.

## వరద ముంపు ప్రాంతాలలో పర్యటించాలి..

# ప్రధానికి సీఎం రేవంత్ లేఖ



**హైదరాబాద్, :** భవిష్యత్తులో ఇలాంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. 25 పెద్ద టవర్లు కూలిపోయినప్పటికీ విద్యుత్తు సిబ్బంది వెంటనే కరెంట్ సరఫరాను పునరుద్ధరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అదే విధంగా 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్తు సమస్యలు, ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని గుర్తించి తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి నష్టాలను నివారించాలని చెప్పారు. వాగులు, వంకలు పొర్లుతున్న దృష్ట్యా దెబ్బతిన్న రోడ్లు, వరద ప్రవహిస్తున్న రోడ్లపై నుంచి ఎవరూ దాటే ప్రయత్నం చేయవద్దని సీఎం హెచ్చరించారు. రెవిన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులు బృందాలు ఏర్పడి అన్ని చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మరోవైపు తెలంగాణలోని వరద ముంపు ప్రాంతాలలో పర్యటించాలని కోరుతూ ప్రధాని మోడీకి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. వరదలను జాతీయ విపత్తుగా పరిగణించాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రానికి తక్షణ సాయం అందజేయాలని లేఖలో ప్రధానిని కోరారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య లేకుండా కమిషనర్లు చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన సమీక్షలో ఆయన పేర్కొన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయాలని సూచించారు. అనంతరం ఖమ్మంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గంలో బయలుదేరారు. కోదాడలో ముంపు ప్రాంతాలను సీఎం పరిశీలించనున్నారు. సూర్యాపేట సమీపంలోని టీఎన్ఆర్ గార్డెన్స్‌లో జిల్లాలో వరద పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం వెళ్లనున్నారు. రాత్రి ఖమ్మంలో బస చేయనున్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు.

## తెలంగాణకు తప్పిన భారీ వాన గండం.. కానీ



**హైదరాబాద్, :** తెలంగాణకు భారీ వాన గండం తప్పినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో క్రమంగా వాయుగుండం బలహీన పడుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. తూర్పు విదర్భ - రామగుండం దగ్గర వాయుగుండం కేంద్రీకృత మైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో పూర్తిగా వాయుగుండం బలహీన పడనున్నట్లు, ఈ నేపథ్యంలో తెలంగాణలో నేడు పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపటి నుంచి రాబోయే ఐదు రోజుల తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు వర్షాలు కురుస్తాయని, హైదరాబాద్‌లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ఎంత మంది ఉన్నా అందరికీ నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తాం



**హైదరాబాద్, :** ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహించటంతో ప్రకాష్ నగర్ లో పెద్ద ఎత్తున వరద వచ్చిందన్నారు. దీంతో రక్షణ చర్యలు చేపట్టాడానికి అటంకం ఏర్పడిందని, వాతావరణం అనుకూలించక రక్షణ చర్యలు లేట్ అవ్వటంతో బాధితులు అసహనం వ్యక్తం చేశారని అన్నారు. వాతావరణం అనుకూలించక తెలంగాణ హెలిప్యాడ్ రావటానికి ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన తెలిపారు. ఆంధ్ర హెలిప్యాడ్‌లో ఫ్యూయిల్ నింపుకొని వచ్చే వరకు ఆలస్యం అయిందని తెలిపారు. మున్నేరు బ్రిడ్జి వద్ద చిక్కుకున్న పది మంది సురక్షితంగా బయటపడ్డారు. డ్రోన్‌ల ద్వారా కావాల్సిన సామాగ్రిని బాధితులకు పంపించాం. ఖమ్మంలో పది ప్రాంతాల వరకు నీట మునిగాయి. ఎవ్వరికి ప్రాణ నష్టం జరగకుండా చూశాం.పాలేరు లోని వరద దాటికి ఒకరు మృతి చెందారు. ఇళ్ళు అన్ని రహదారులు అన్ని బురద మయం అయి తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారు.సహాయక చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న మునిసిపల్ సిబ్బంది ని అందరిని పిలిపించి మరమ్మతులు చేపిస్తామన్నారు. విద్యుత్ పునరద్దిస్తామని, ఎంత మంది ఉన్నా అందరికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.. సాయంత్రం ముఖ్యమంత్రి పొగ్రాం లోపే అందరికి సహాయం అందిస్తామని, అని ప్రాంతాల్లో ప్రజలు కుదటపడే వరకు అన్ని స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఎంత ఖర్చు అయిన సహాయ సహకారలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వరద ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రభుత్వ దృష్టి కి తీసుకొచ్చిన మీడియా కు ప్రభుత్వం పరంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులతో సంప్రదించి కొన్ని ప్రాంతాలు సీఎం పర్యటించనున్నారు. ప్రస్తుత పరిష్కర దిశ ఆలోచనలు చేస్తున్నం.బాధితులకు ఎలాంటి ఉపశమనం ఇవ్వాలో ముఖ్యమంత్రి పర్యటన అనంతరం తెలుపుతాం..జిల్లాలో అన్ని శాఖలను ఖమ్మం పిలుపిస్తున్నాం.ఆరోగ్య సమస్యలు రాకుండా హెల్త్ క్యాంపులు పెట్టిస్తాంఖమ్మం లో ఎన్ని ఇళ్ళు మునిగాయి ఎంటి అనేది సమాచారం తీసుకొని బాధితులకు సహాయ సహకారాలు అందిస్తాం ముందుగా శానిటేజ్ వర్క్ చేపించి తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి అయిన తరువాత నష్టం పరిహారం చెప్తాం అని తెలియజేశారు.

## విజయవాడకి అమావాస్య గండం.. ఏం జరగబోతుంది..?




**అమరావతి,:** విజయవాడకి అమావాస్య గండం పొంచి ఉంది. ఈ అమావాస్య కారణంగా సముద్రం పోటు మీద ఉన్నది. పోటు మీదుంటే వరదని తనలోకి సముద్ర ఇముడ్చుకోదు.. వరద జలాలు సముద్రంలో కలవకుంటే ముంపు మరింత పెరిగే అవకాశం ఉందనే భయం మొదలైంది. కాగా, ఎగువ నుంచి భారీగ వరద.. దిగువన సముద్ర పోటుతో ఏం జరుగుతుందోనని బెజవాడ ప్రజలు భీతిల్లుతున్నారు. ఈరోజు రాత్రి 12 గంటల తర్వాత.. అమావాస్య గడియలు ముగిశాకే సాధారణ స్థితికి సముద్రం రానుంది.ఎగువ నుంచి వచ్చే వరద తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. అంచనా ప్రకారం వరద తగ్గుముఖం పట్టకుంటే నిజయవాడలో పరిస్థితి ఆందోళనకరంగా మారే సూచనలు ఉన్నాయి. మరో వైపు బుడమేరు వాగు ఉధృతి కొనసాగుతుంది. అయితే, ప్రకాశం బ్యారేజీకి అంతకంతు వరద ప్రవాహం పెరగడంతో.. 11.3 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఈరోజు సాయంత్రానికి 12 లక్షల క్యూసెక్కులకు చేరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రకాశం బ్యారేజీలోని అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకు వదులుతున్నారు. ఇక, కృష్ణమ్మ పోటెత్తడంతో లంక గ్రామాలకు వరద నీరు భారీగా చేరుతుంది. అక్కడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, కృష్ణలంక ప్రాంతంలో కూడా వరద సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కోతకు గురి అవుతున్న కృష్ణ కరకట్టను పటిష్ట పరిచేందుకు స్థానికులు ప్రయత్నం చేస్తున్నారు. ఇసుక బస్తాలతో కరకట్టకు యువకులు మేరకపోస్తున్నారు. మరోవైపు రివర్ ప్రొటెక్టివ్ వాల్ సమీపంలోకి వేల సంఖ్యలో గేదెలు చేరుకుంటున్నాయి. సమీపంలోనీ వరద ప్రభావిత ప్రాంతం నుంచి గేదెలను తీసుకు వచ్చి పునరావాసం ఏర్పాట్లు చేస్తున్నారు.

## భారీ ప్రణాళికలతో ముందుకొచ్చిన గూగుల్‌కొన్నేళ్లలో భారీ మార్పులుంటాయన్న ప్రభుత్వం ఉపాధి అవకాశాలు పెంచేందుకు అడుగులు

# కృత్రిమ మేధ కేరాఫ్ చెన్నై



చెన్నై: గూగుల్ పేరు తెలియనివారంటూ ఉండరు. ఐటీలో ఆ సంస్థ తెచ్చిన ఆవిష్కరణలు అన్నీఇన్నీ కావు. స్వయానా తమిళనాడువాసి సుందర్ పిచాయ్ ఈ ప్రపంచ దిగ్గజ కంపెనీకి సీఈవో. ఇప్పుడు అదే సంస్థ కృత్రిమమేధ (ఏఐ)తో ఆకట్టుకుంటోంది. ప్రపంచమంతా తనవైపు చూసేలా చేస్తోంది. రాష్ట్ర యువతను 'ఏఐ' దిశగా నడిపించేందుకు ప్రత్యేక లక్ష్యాలతో వస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, ఇతర రాష్ట్ర యంత్రాంగం.. గూగుల్ సంస్థతో అత్యంత కీలక ఒప్పందాన్ని శనివారం కుదుర్చుకున్నారు. తమిళనాడు రాష్ట్రాన్ని ఈ రంగంలో దూసుకెళ్లేలా చేసేందుకు ప్రభుత్వంతో కలిసి కీలక లక్ష్యాల్ని నిర్ణయించారు. మరికొన్నేళ్లలో గూగుల్ ప్రత్యేక బృందాలు చెన్నైకి వచ్చి ఇక్కడ ప్రత్యేక కేంద్రాల్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు చేయనున్నారు. రానున్న రోజుల్లో చెన్నై నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా యువతకు ఏఐపై శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలను రూపొందిస్తున్నారు.

### 20 లక్షల మంది యువత లక్ష్యంగా..

నాన్ ముదల్వన్ పథకం కింద 20లక్షల మంది యువతకు కృత్రిమమేధ సాంకేతికతపై ప్రత్యేక శిక్షణలు ఇచ్చేందుకు పరిశ్రమల శాఖ సిద్ధమైంది. ఇందులో భాగంగా పలురకాల 'ఏఐ' నేపథ్యంగా పనిచేసే గూగుల్‌తో కలిసి పనిచేసేలా ప్రణాళికలు చేశారు. భవిష్యత్తులో యువతను ఈ రంగంలో ముందుంచేందుకు పెద్దఎత్తునే పథకరచన చేసినట్లుగా వెల్లడిస్తున్నారు. ఏఐలో వీరు కీలక భూమిక పోషించేలా పావులు కదుపుతున్నారు. ప్రత్యేకించి స్టార్టప్‌లు, రవాణా, ఆరోగ్య.. తదితర రంగాల్లో ఈ మార్పును చూపించనున్నారు. ఏఐ నిపుణులుగా యువతను మార్చాలని సిద్ధమవుతున్నారు. ఏఐ సాంకేతికతలో ఆవిష్కరణలతో పాటు స్వతహాగా యువకులు ఈ రంగంలో ఉపాధి పొందే పరిజ్ఞానాన్ని ఇప్పించేలా గూగుల్ ప్రణాళికలు చేస్తోంది.

### స్టార్టప్‌లకు అనుకూలంగా..

ఇప్పటికే తమిళనాడుకు చాలా అంకుర సంస్థలు (స్టార్టప్)లు వచ్చాయి. ఇకపై ఏఐ నేపథ్యంలో పనిచేసే స్టార్టప్‌లు తేవాలనేది ముఖ్య లక్ష్యంగా ఉంది. ఇందుకు అవసరమైన అనువైన వాతావరణాన్ని ఏర్పాటుచేసే బాధ్యతను గూగుల్ తీసుకుంటోంది. ఇందులోభాగంగా ఈ రంగంలోని గూగుల్ నిపుణులతో పాటు పారిశ్రామిక దిగ్గజాలను భాగస్తులను చేసేలా ప్రభుత్వం దగ్గర ప్రణాళికలున్నాయి.

### సమస్యలపై సరికొత్త ఆవిష్కరణలు

స్థానిక సమస్యల పరిష్కారానికి 'ఏఐ' ఎలా ఉపయోగపడుతుందనేది రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అజెండాల్లో ఒకటి. ఈ కోణంలో ప్రత్యేక శిక్షణలు ఇవ్వడంతోపాటు యువతకు ప్రత్యేక పోటీలు నిర్వహించేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా కృత్రిమమేధ ఆవిష్కరణలను పెంచడం, క్లిష్ట సమస్యలకు పరిష్కారాల్ని ఇప్పించడం లక్ష్యాల్లో భాగంగా ఉంది. వెంచర్ క్యాపిటల్ (వీసీ) పెట్టుబడుల ద్వారా అర్హులైన స్టార్టప్‌లకు క్లౌడ్ క్రెడిట్, సాంకేతిక శిక్షణ, వ్యాపార వాణిజ్య సహకారం, వాటి పురోగతికి బాటలు వేయడంలాంటి కార్యక్రమాల్లో గూగుల్ ప్రత్యేకంగా పాలుపంచుకోనుంది.

### చిన్న పరిశ్రమలకు చేయూత

చిన్న, మధ్య తరహా పరిశ్రమలను సైతం ఏఐ రంగంలోకి తీసుకొస్తున్నారు. గూగుల్‌తో పాటు గూగుల్ క్లౌడ్ విభాగం సైతం శిక్షణలకు ముందుకొస్తోంది. వీటి సామర్థ్యాల్ని పెంపొందించంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం వీరిని సహకరించడం ద్వారా గూగుల్ క్లౌడ్ సాంకేతికత ద్వారా వాటికి సాయం అందించనున్నారు.

### నగరంలో ప్రయోగశాల

తమిళనాడులో 'ఏఐ' ల్యాబొరేటరీని తీర్చిదిద్దడంతో పాటు ఏఐ సాంకేతికతపై పెద్దఎత్తున శిక్షణలు ఇచ్చేందుకు ఏఐ ల్యాబ్‌ను తీసుకురావాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. చెన్నై నగరంలో దీన్ని ఏర్పాటుచేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి పేపల్ సంస్థ నుంచి కృత్రిమమేధ, యాంత్రిక విద్య మిళితంగా చెన్నైలో అభివృద్ధి కేంద్రాల్ని విస్తరించేందుకు అడుగులు పడ్డాయి. ఈ కేంద్రం ద్వారా నేరుగా 2500మందికి ఉద్యోగాలు రానున్నాయి. మదురైలో మెటీరియల్స్, ఇన్ఫినిక్స్ సంస్థల ద్వారా ఏఐ సాంకేతికత అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటుచేసేందుకు రంగం సిద్ధమైంది.

### గ్రామీణులకూ అవకాశం

**టి.ఆర్.బి.రాజా, పరిశ్రమలశాఖ మంత్రి**

చిన్న మధ్యతరహా పరిశ్రమలను సైతం ఏఐ సాంకేతికతకు అనుసంధానం చేసేలా ప్రతిపాదనలున్నాయి. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధి అవకాశాలు, వాణిజ్య ఫలాలు పొందవచ్చని మేం ఆశిస్తున్నాం. త్వరలో ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థకి రాష్ట్రం చేరువ కాబోతోంది.

# గాజాలో ఆరుగురు బందీల మరణాలను ఇజ్రాయెల్ ధవీకరించింది



గాజా: అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు స్వాధీనం చేసుకున్న ఆరుగురు బందీల మతదేహాలను దక్షిణ గాజాలోని రాఫా ప్రాంతంలోని ఒక సొరంగంలో కనుగొన్నట్టు ఇజ్రాయెల్ మిలటరీ ఆదివారం తెలిపింది. బాధితులందరి పేర్లను వెల్లడించారు. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకారం, హెర్ష్ గోల్డ్ బెర్గ్-పోలిన్, వయసు 23, ఈడెన్ యెరుషాల్మి, 24, ఓరి డానినో, 25, అలెక్స్ లుబ్నోవ్, 32, కార్మెల్ గాట్, 40, అల్మోగ్ సారూసి, 25 సైన్యం వారిని కనుగొనటానికి కొంచం ముందు హమాస్ చేత చంపబడ్డారు.అలెక్స్ లుబ్నోవ్ (రష్యన్ మీడియాలో అలెగ్జాండర్ లోబనోవ్) ద్వంద్వ రష్యన్-ఇజ్రాయెల్ పౌరుడు. బందీల బంధువుల ఫోరమ్ ప్రకారం, బంధీల బంధువులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ, అతను అష్కెలోన్లో నివసించాడు, వివాహం చేసుకున్నాడు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అతను బార్ మేనేజర్గా పనిచేస్తున్న నోవా మ్యూజిక్ ఫెస్టివల్ నుంచి కిడ్నాప్ చేశారు. ఈ మృత దేహాల రికవరీ వార్తలు హౌస్టేజ్ ఫ్యామిలీస్ ఫోరం నుంచి 'భారీ ప్రదర్శన' కోసం పిలుపునిచ్చాయి. హమాస్తో చర్చించి బంధీలను విడుదల చేయటంలో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం విఫలమైందని ఈ ఫోరం విమర్శించింది. ఇది చాలా నెలలు చర్చలలో ఉంది. ఇది 'దేశాన్ని పూర్తిగా నిలిపివేసి, బందీలను విడుదల చేసే ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలని' డిమాండ్ చేసింది.పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ పది నెలల క్రితం దక్షిణ ఇజ్రాయెల్లోకి ఆశ్చర్యకరమైన చొరబాటును నిర్వహించినప్పుడు గాజాలో ఇజ్రాయెల్, హమాస్ల మధ్య శతృత్వాలు పెరిగిపోయాయి. దాదాపు 1,100 మంది మరణించారు. 200 మందికి పైగా హమాస్కు బందీలు అయ్యారు. కొందరు ఖైదీల మార్పిడి ద్వారా విడుదల చేయబడ్డారు లేదా ఇజ్రాయెల్ సైన్యంచే రక్షించబడ్డారు. ఇజ్రాయెల్ భారీ సైనిక ప్రతిస్పందనలో దాదాపు 40,700 మంది ప్రాణాలు కోల్పోగా, 94,060 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య అధికారులు తెలిపారు.ఒక సంధిని చేయడానికి, ఇజ్రాయెల్ బందీలను విడుదల చేయడానికి ఖతార్, అమెరికా, ఈజిప్ట్ నుంచి మధ్యవర్తిత్వంతో చర్చలు నెలల తరబడి జరిగాయి. గత నెలలో, బంధీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందం కోసం పునరుద్ధరించిన అమెరికా ప్రతిపాదనను హమాస్ తిరస్కరించింది. దీనికి కారణం నెతన్యాహు చర్చలను దెబ్బతీయటమేనని హమస్ ప్రకటించింది. నేతన్యాహుకు మద్దతు ఇచ్చినందుకు హమాస్ అమెరికాను నిందించింది. గాజాలో యుద్ధాన్ని ముగించాలన్న హమాస్ డిమాండ్ను ఒప్పందానికి ఒక షరతుగా అంగీకరించలేమని ఇజ్రాయెల్ పేర్కొంది. గత వారం, గాజా కాల్పుల విరమణపై మరో రౌండ్ చర్చల కోసం అమెరికా, ఇజ్రాయెల్ ప్రతినిధులకు ఈజిప్ట్ ఆతిథ్యం ఇస్తోందని రాయిటర్స్ రాసింది. ఇజ్రాయెల్ ప్రకారం, 7 అక్టోబర్ దాడిలో 251 మంది ఇజ్రాయిలీలు, విదేశీ పౌరులు పట్టుబడ్డారు, 103 మంది ఇప్పటికీ గాజాలో ఉన్నారు.

# కళాపోసన



'ఆ.. మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాలయ్యా! ఉత్తికే తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటది?'- 'ముత్యాలముగ్గు' సినిమాలో కాంట్రాక్టరు పాత్రధారి రావు గోపాలరావు పలికిన అమృతవాక్కులివి. ముళ్లపూడి వెంకటరమణ కలం నుంచి తూటాల్లా వెలువడిన మాటలివి. తెలుగునాట అమిత జనాదరణ పొందిన పది సినిమా డైలాగుల జాబితాను ఎవరైనా రూపొందిస్తే, ఈ డైలాగుకు అందులో తప్పకుండా చోటు దక్కి తీరుతుంది. నిజమే! ఊరకే తిని తొంగున్నట్లయితే, మనిషికీ గొడ్డుకూ ఏమాత్రం తేడా ఉండదు. గొడ్డుకు లేని బుద్ధి మనిషికి ఉంది. మనిషిని ఇతర జంతుతతి నుంచి వేరు చేసేది ఆలోచనా శక్తి మాత్రమే! ఆలోచనకు పదునుపెట్టే సాధనం సృజనాత్మకత. మనిషిలోని సృజనాత్మకతకు ఫలితాలే కళలు. కొందరికి జన్మతః కళాభినివేశం ఉంటుంది. అలాంటివారు సునాయాసంగా కళలను కైవసం చేసుకోగలుగుతారు. ఇంకొందరు అభిరుచితో సాధన చేసి కళల్లో రాణిస్తారు. అభినివేశం, సాధన లేకున్నా, చాలామంది కళలను ఆస్వాదిస్తారు. కలిగిన ఆసాములు కళలను ఆదరిస్తారు. కళలు అరవై నాలుగు అని వాత్స్యాయనుడు చెప్పాడు. వీటిలో చిత్రలేఖనం, శిల్పం, సంగీతం, నృత్యం, కవిత్వం అనే అయిదు కళలూ లలితకళలుగా గుర్తింపు పొందాయి. లలితకళలు మనుషుల భావోద్వేగాల అభివ్యక్తికి అందమైన సాధనాలు. మనుషులు తమ ఆలోచనలను, ఆనంద విషాదాది భావోద్వేగాలనుబీ తమ కాల్పనిక ఊహాజగత్తులోని విశేషాలను, తమ సృజనాత్మకతను ఇతరులతో పంచుకోవడానికి కళలను ప్రదర్శిస్తారు. పురాతన నాగరికతలు ఊపిరి పోసుకోక మునుపటి నుంచే మనుషులు కళల ద్వారా తమ ఉద్వేగాలను చాటుకోవడం మొదలుపెట్టారు. మాటలాడటం ఇంకా నేర్చుకోని ఆనాటి మానవులు బొమ్మల ద్వారా తమ ఆలోచనలను వెల్లడించేవారు. పాతరాతి యుగం మానవులు రాతిగుహల గోడల మీద చిత్రించిన చిత్రాలే ఇందుకు ఆనవాళ్లు. నాగరికతలు మొదలైన నాటి నుంచి నేటి వరకు కళలకు- ముఖ్యంగా లలితకళలకు జనాదరణ ఉంది. కళలు ఏవైనా సరే, వాటి ప్రయోజనం ఒక్కటే - ఆత్మప్రక్షాళన. 'దైనందిన జీవితంలో మన ఆత్మలపై పేరుకున్న ధూళిని శుభ్రం చేయడమే కళ ప్రయోజనం' అంటాడు ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో. కళలు భావోద్వేగాల ప్రసారమాధ్యమాలు మాత్రమే కాదు, ఆత్మప్రక్షాళనకు ఉపకరించే సాధనాలు కూడా! కళలు మనుషుల జీవితాలను సౌందర్యభరితం చేస్తాయి. కళలు విలువలు నేర్పుతాయి. దైనందిన జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లతో అలజడికి గురైన మనసుకు సాంత్వన నిస్తాయి. కళలు జీవితాన్ని చైతన్యవంతం చేస్తాయి. ఇంతేకాదు, కళలు సామాజిక అన్యాయాలను ఎత్తి చూపుతాయి. ఆలోచన రేకెత్తిస్తాయి. ఆత్మవిమర్శ దిశగా మనుషులను ప్రేరేపిస్తాయి. కళలు సమాజాన్ని మరింత నాగరికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి. సమాజంలోని రకరకాల సంస్కృతులకు చెందిన సమూహాల గుండెచప్పుడును వినిపిస్తాయి. కళలు సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనిచేస్తాయి. 'కళ చాలా విశాలమైనది. మనుషుల తెలివి చాలా ఇరుకైనది' అంటాడు ఇంగ్లిష్ కవి అలెగ్జాండర్ పోప్. ప్రపంచం తీరుతెన్నులను చూస్తుంటే, ఆయన మాట నిజమేననిపిస్తుంది. సామాజిక మార్పులకు ఉత్ప్రేరకాలుగా పనికొచ్చే లక్షణం కళలకు ఎంతో కొంత ఉన్నమాట వాస్తవమే అయినా, ప్రపంచవ్యాప్తంగా కళాకారులు అసంఖ్యాకంగా కళాసృజన కొనసాగిస్తూ వస్తున్నా, ఈ ప్రపంచం మారాల్సిన పద్ధతిలో ఇంకా మారలేదు. మనుషుల కురచ బుద్ధులు కూడా మారలేదు. బహుశా, జనాభాలోని అత్యధికులు కళలను ఒంటబట్టించుకోకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. కళలకు ఆదరణలేని దేశాలు నిరంతరం అలజడులు, అశాంతితో అలమటించే పరిస్థితులను చూస్తూనే ఉన్నాయి. అఫ్గానిస్తాన్‌లోని తాలిబన్ నాయకులు సంగీత ప్రదర్శనలపై నిషేధాజ్ఞలు విధించారు. అక్కడి పరిస్థితులు మనకు తెలియనివి కావు. చిత్రకళా ప్రదర్శనలపై నానా రకాల ఆంక్షలు ఉన్న ఉత్తర కొరియా పరిస్థితులు కూడా మనకు తెలిసినవే! స్వేచ్ఛ లేనిచోట కళలకు ఊపిరాడదు. ఇక స్వేచ్ఛే ఊపిరిగా బతికే కళాకారుల పరిస్థితి ఆంక్షలున్న చోట ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు.

నియంతృత్వ దేశాల్లో మాత్రమే కాదు, ప్రజాస్వామ్య దేశాలుగా చెప్పుకుంటున్న చాలా దేశాల్లోనూ కళాకారులు పూర్తి స్వేచ్ఛను అనుభవిస్తున్న పరిస్థితులు లేవు. కళలన్నీ కళాకారుల ఆత్మావిష్కరణలే! అందుకే, 'అన్ని కళలూ కళాకారుల ఆత్మకథలే! ముత్యం ఆల్చిప్ప ఆత్మకథ' అంటాడు ఇటాలియన్ దర్శకుడు ఫెడెరికో ఫెలినీ. ఆంక్షలు లేనిచోట మాత్రమే కళాకారుల ఆత్మావిష్కరణకు అవకాశాలు అపరిమితంగా ఉంటాయి. కాల ప్రవాహంలో ప్రపంచంలోని మిగిలిన మార్పులతో పాటే కళలు కూడా మారుతూ వస్తున్నాయి. కళల్లో ప్రాచీన కళ, ఆధునిక కళ అనేవి కాలానికి సంబంధించిన కొండగుర్తులు మాత్రమే! కళల అస్తిత్వం నిరంతరం. స్వేచ్ఛలేని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల, ఆధునిక జీవనశైలిలోని తీరిక దొరకని పరిస్థితుల వల్ల కొన్నిచోట్ల మనుషులు కళలకు దూరమవుతున్నారు. దొరికే కొద్దిపాటి తీరిక సమయాన్ని టీవీ, స్మార్ట్‌ఫోన్ వంటివి అందించే యాంత్రిక వినోదంతో సరిపెట్టుకుంటున్నారు. ఫలితంగా మానసిక సమస్యలతో సతమతమవుతున్నారు. అయితే, కళాస్వాదన, కళా సాధనల వల్ల మనుషుల్లో మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఇటీవల బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. మరందుకే మడిసన్నాక కూసింత కలాపోసన ఉండాల! లేకపోతే బతుకులు గొడ్డుదేరిపోవా!

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com